పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సీసీ రోడ్డు మంజూరు చేయండి మహా ప్రభో..

## అన్నవరం మెట్ట వీధి ప్రజల ఆవేదన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 31**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ అన్నవరం మెట్ట వీది గ్రామానికి సీసీ రోడ్డు మంచూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో వర్షం పడితే ఉన్నదారి బురదమయంగా తయారవుతుందని దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### మత్స్యగెడ్డలో రంధ్రములు ఏర్పడిన

# బోట్లలోనే ప్రయాణం - ప్రాణానికి ప్రమాదం

### మత్స్యగెడ్డలో వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలి -బోటు దాటుటకు 150 మీటర్ల త్రాడును అందజేత -సుజనకోట పంచాయతీ సర్పంచ్ వెంగడ రమేష్





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 31.**

మండలంలో గల సుజనకోట మత్స్యగెడ్డలో వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని, గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన బోట్లలో రంధ్రములు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని, బోట్లలో గెడ్డ దాటుటకు 150 మీటర్ల త్రాడున పంచాయతీ తరపున అందిస్తున్నమని సుజనకోట పంచాయతీ సర్పంచ్ వెంగడ రమేష్ తెలిపారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సుజన కోట మత్స్యగెడ్డ సరిహద్దు 13 గ్రామాల ప్రజలు గెడ్డ దాటుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బోట్లలో గెడ్డ దాటుటకు సహాయంగా 150 మీటర్ల త్రాడు అందించినట్టు తెలిపారు. కుమ్మరిపుట్టు రేవు వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యగెడ్డ సరిహద్దు గ్రామాలకు గతంలో ఐటిడిఎ నుండి బోట్లు మంజూరు చేశారని, ఇప్పుడు ఆ బోట్లు పూర్తిగా పాడైపోయిందని, తప్పని పరిస్థితుల్లో వాటిని ప్రజలు వినియోగిస్తున్నారని అన్నారు. ఈ విషయమై ఐటిడిఎ పిఓ దృష్టికి తీసుకుపోయామని, దీనిపై స్పందించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మండల కేంద్రంలో వివిధ పనుల నిమిత్తం అత్యవసరంగా గెడ్డ దాటుటకు మత్స్యగెడ్డ పరిధిలో గల 13 గ్రామాల ప్రజలు ఆ రంధ్రాలు ఏర్పడిన బోట్లని వాడుకుంటున్నారని, దీనివల్ల ఏ సమయంలో ఏం జరుగుతుందో అనే భయాందోళనలో ప్రజలో నెలకొందని, తప్పని పరిస్థితుల్లో పాడై కన్నం పడిన ఆ బోటునే ఆధారంగా చేసుకుని గెడ్డ దాటుతున్నారన్నారు. ఆ ప్రాంత ప్రజలు పడుతున్నా కష్టాలను ప్రభుత్వం గుర్తించి వెంటానే వంతెన నిర్మాణం చేపట్టాలని, ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం లక్షల్లో పెట్టుబడి పెట్టి బోట్లు మంజూరు చేసిన అది శాశ్వత పరిష్కారం కాదు గనుక ఈ గెడ్డపై వంతెన నిర్మాణం తక్షణమే చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సరిహద్దు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజు

### ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన గుడ్లు సరఫరా చేయాలి

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 31**

అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం పిన లోచలి మార్గమధ్యలో అంగన్వాడీ కేంద్రాలకు మధ్యాహ్న భోజన పథకం ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేస్తున్న గుడ్ల వాహనాన్ని ఆపి పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు గుడ్ల నాణ్యతను పరిశీలించారు. గుడ్లు నాణ్యత లేకపోవడం, పరిమాణం చిన్నదిగా ఉండటంతో గుడ్ల సరఫరాదారులపై ఎమ్మెల్యే అగ్రహం వ్యక్తం చేశారు. ఆశ్రమ వసతి గృహాల్లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న మార్పు రావటం లేదన్నారు. కుళ్లిపోయిన గుడ్లను సరఫరా చేసి గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని హరిస్తున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పీవోలకు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తెలిపారు.







# శ్రావణ్ షిప్పింగ్లో అస్వస్థతకు గురైన వారు కోలుకుంటున్నారు..

### ఎమ్మెల్యేతో కలిసి బాధితులను పరామర్శించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 31**

శ్రావణ్ షిప్పింగ్స్ కంపెనీలో రాత్రి శుక్రవారం విషవాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితులు కోలుకుంటున్నారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. షీలానగర్ లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురు బాధితులను స్థానిక ఎమ్మెల్యే గణబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ శనివారం ఉదయం పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ఒక్కొక్కరితో మాట్లాడారు. మేమంతా అండగా నిలుస్తామని ధైర్యంగా ఉండాలని వారిలో మనధైర్యం కల్పించారు. అన్ని విధాలుగా సహకారం అందిస్తామని, మెరుగైన వైద్య సేవలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ శుక్రవారం రాత్రి శ్రావణ్ షిప్పింగ్స్ కంపెనీలో కంటైనర్ నుంచి ఎసిటానిలైడ్ బ్యాగ్స్ ను కంటైనర్ నుంచి లారీలోకి అన్ లోడ్ చేసే క్రమంలో ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో ములగాడ మండలం ఎదురువాని పాలెంకు చెందిన గంగ్రెడ్డి లత, గోతిరెడ్డి దేముడు నాయుడు, బొబ్బిలి లక్ష్మి, కుంచుమాంబ కాలనీకి చెందిన గుణుపూరు రాము, గాజువాక మండలం షీలానగర్ కు చెందిన పోతల కుమారి ఎసిటానిలైడ్ అనే వాయువును పీల్చటం వల్ల అస్వస్థతకు గురయ్యారని వివరించారు. వారందరినీ తొలుత గాజువాకలోని సింహగిరి ఆసుపత్రికి హుటాహుటిన తరలించి ప్రాథమిక చికిత్స అందించామని చెప్పారు. వారిలో దేముడు నాయుడు పరిస్థితి కొంచెం ఇబ్బందిగా ఉండటంతో రాత్రి 2.00 గంటల సమయంలో అందరినీ షీలానగర్ లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. ఐదుగురిలో నలుగురి పరిస్థితి శనివారం మధ్యాహ్నం నాటికి బాగా మెరుగుపడిందని, దేముడు నాయుడు పరిస్థితి మెరుగుపడాల్సి ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, డీఎం-హెచ్వో, డీసీహెచ్ఎస్, స్థానిక తహశీల్దార్ ఇతర అధికారులు రాత్రి నుంచి అక్కడే ఉండి పరిస్థితిని సమీంక్షించారు. తగిన విధంగా సహాయ సహకారాలు అందజేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా వివరించారు.

# విద్యార్థినులందరూ కోలుకున్నారు

### భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్



**అరకులోయ పెన్ పవర్ 31**

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులు అందరూ కోరుకున్నారని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ .దినేష్ కుమార్ స్పష్టం చేశారు. జామిగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శు క్రవారం రాత్రి గుడ్డు కూరతో ఆహారం తిన్న 61 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను శనివారం ఉదయం పరామర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాయంత్రం 6:30 గంటలకు జమిగూడ ఆశ్రమపాఠశాలలో భోజనం చేసిన విద్యార్థులకు వాంతులు ప్రారంభం కావడంతో వెంటనే వైద్యాధికారులు ఆశ్రమ పాఠశాలకు చేరుకుని వైద్యం అందించారని చెప్పారు. 61 మంది విద్యార్థులను అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడం జరిగిందని చెప్పారు. ఒక విద్యార్థి మలేరియాతో బాధపడుతున్నట్టు గుర్తించి ప్రత్యేకంగా వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు మెరుగైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. డాక్టర్లందరూ అప్రమత్తంగా ఉన్నారని చెప్పారు. ముందుగా జామి గుడ ఆశ్రమం పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో పారిశుధ్యం మెరుగుపడాల్సిన అవసరం ఉందని చెప్పారు.రెండు మూడు గంటలు అబ్జర్వేషన్ లో ఉంచి విద్యార్థులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసిన గుడ్లలో మూడు బ్యాచ్ లకు చెందినవి పాడైనట్టు గుర్తించడం జరిగిందని వాటిని ఎక్కడ ఎక్కడ సరఫరా చేశారో గుర్తించి వాటి స్థానంలో నాణ్యమైన గుడ్లు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బందిని మారుస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజు ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మెనూను ఫోటో తీసి ఐ టి డి ఏ పివొలకు పంపించాలని ఆదేశించామని అన్నారు. జిల్లాలోని మూడు ఐటీడీఏ లలో ఐ టి డి ఏ పి ఓ లు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలిస్తారని చెప్పారు. విద్యార్థులకు అందించిన ఆహార పదార్థాలను పరీక్షలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా , ఆసుపత్రి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాబాస



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్ట్ 31) :**

నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాబసగా మారింది. పెన్షన్ల తొలగింపుపై నర్సీపట్నం మున్సిపల్ సమావేశంలో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. వైసీపీ, టీడీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం జరిగింది. వైసిపికి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ గుడబండి ఆదిలక్ష్మీ తన వార్డులో దళితులకు సంబంధించిన 10 మంది పింఛన్లు తొలగించారనే అంశం లేవనెత్తారు. చెప్పులు కుట్టుకునేవారు, రిక్షా కార్మికులు ఇతర నిరుపేద వర్గాలకు చెందిన వారి పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి జోక్యం చేసుకొని, దేవుడు అందరిని ఒకేలా పుట్టించాడని, కులాలు మనం సృష్టించుకున్నామని, కేవలం ఎస్సీలకు తొలగించారని అనవద్దని హితవు పలికారు. పింఛన్ల తొలగింపుపై వివరాలు తెలుసుకుంటామని, అర్హత ఉంటే పది మందికి పింఛన్లు కొనసాగించడం జరుగుతుందని, ఈ విషయాన్ని తాను స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని చెప్పారు. అసలు దళితులకు పింఛన్లు తొలగించడంలో ఎవరి ప్రోద్బలంతో చేశారో తనకు తెలియాలని డిమాండ్ చేశారు. ఈ దశలో టీడీపీ కౌన్సిలర్లు మధు, శ్రీకాంత్లు జోక్యం చేసుకొని గత ప్రభుత్వ హయాంలో సోషల్ ఆడిట్ పేరుతో మున్సిపాలిటీలో 650 మంది పింఛన్లు తొలగించారని, అప్పుడు తెలుగుదేశం పార్టీ పోరాటం చేసి అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పింఛన్లు ఇప్పించడం జరిగిందని చెప్పారు. ఈ 650 మందిలో అన్ని కులాలకు చెందిన పెన్షనర్లు ఉన్నారన్నారు. తొలగించిన పది మందికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా, ఇంకా మాట్లాడటం ఎందుకని నిలదీశారు. జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ మున్సిపాలిటీ వాహనాలకు వినియోగించిన డీజిల్ బిల్లుల ఖర్చులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై ఎవరు పట్టించుకోవడం లేదని మున్సిపల్ కమిషనర్ సురేంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సురేంద్ర మాట్లాడుతూ ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో ఆడిట్ చేయిస్తానని, సమీక్ష జరిపి రుజువైతే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.4.11కోట్లు మంజూరు చేయించారని, ఈ నిధులతో రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామని చెప్పారు. కాలువల్లో పూడిక తీయడానికి మరో రూ.45లక్షలు మంజూరు చేయించారని చెప్పారు.

# ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం

## ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి








**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 31**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఐసిడిఎస్ కార్యాలయంలో, మరియు మండలంలోనున్న వివిధ అంగన్వాడీ కేంద్రాల వద్ద "ఏక్ పెడ్ మా కే నామ్" ఒక చెట్టు అమ్మ పేరునా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని మొక్కల పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించటం జరిగిందని ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి మీడియాకు తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ సూపర్వైజర్లు ఇతర అంగన్వాడి కార్యకర్తలతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని.. ఇంటింటా చెట్లు ఉంటే ఊరంతా పచ్చదనంగా ఉంటుందని భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.లక్ష్మీదేవితో పాటు సూపర్వైజర్లు మోహిని, రామలక్ష్మి,కృష్ణకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి,జి.కే వీధి ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ చింతపల్లి/ గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 31**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని చింతపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ హాల్ నందు గూడెం కొత్తవీధి, చింతపల్లి మండలాల ఫోటోగ్రాఫర్ యూనియన్ ఎన్నికలను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి గూడెం కొత్తవీధి మండలాల ఫోటోగ్రాఫర్లు సంయుక్తంగా పాల్గొన్నారు.శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఫోటోగ్రాఫర్ల సేవా సంఘం నూతన ప్రెసిడెంట్ గా అల్లంకి శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ గా గబులంగి రవిప్రసాద్, సెక్రటరీగా పూజారి లీలాప్రసాద్,కోశాధికారిగా జి.నగేష్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా గోపి, ఉపాధ్యక్షులుగా సురేష్ ను ఎందుకువటం జరిగింది.రెండు మండలాల పరిధికి చెందిన ఫోటోగ్రాఫర్స్ సుమారు 70 మంది పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో ఒక చెట్టు...
# అదే భవిష్యత్తు...!

### ఐసిడిఎస్ కార్యాలయంలో మొక్కలు నాటిన సిడిపిఓ అధికారులు



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 31**
ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా అమ్మ పేరుతో నాటిన ఒక చెట్టు, భవిష్యత్తుకు పచ్చని మెట్టు అవుతుందని సిడిపిఓ విజయ కుమారి అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలోనూ, అలాగే ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల దగ్గర ""అమ్మ పేరు మీద ఒక చెట్టు,మన రేపటి కోసం"" కార్యక్రమంలో భాగంగా మొక్కలు సిడిపిఓ విజయకుమారి, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్లు లు సునీత, బాలమణి కొండమ్మ, మహాలక్ష్మి పలువురు అంగన్వాడి కార్య కర్తలు ,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## జామిగూడ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై ఎస్టీ కమిషన్ ఆరా!

### ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్రావు




**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు 31**
అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం జామి గూడా గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థినులు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజీ శంకర్రావు జిల్లా అధికారులతోనూ, వైద్యులతోనూ మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడం జరిగింది. ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఇకపై ఇటువంటి సంఘటనలు పాఠశాలల్లో, వసతి గృహాల్లో జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించటం జరిగింది.

## జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో
# కంట్రోల్ రూమ్లు ఏర్పాటు

**08935 299912,08935 293448**

### జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన కలెక్టర్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు31**
రానున్న మూడు నాలుగు రోజులు జిల్లాలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.ఈ మేరకు శనివారం సాయంత్రం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు.కలెక్టరేట్లో 24 గంటలు పనిచేసే విధంగా 08935299912, 08935293448 నంబర్లతో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశారు.అదేవిధంగా పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ కార్యాలయాలు,సబ్ కలెక్టర్ కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని తహశీల్దార్ - ఎంపీడీఓ కార్యాలయాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి వీలుగా 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలనికలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, సన్నద్ధతలో భాగంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆయా కార్యాలయంలలో కంట్రోల్ రూమ్లను తెరిచి, నష్టపరిహారం గురించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని సూచించారు.జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, తుఫాను నష్టాల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల ప్రకారం, రాబోయే 24 గంటల్లో ఉత్తర మరియు ఆనుకుని ఉన్న మధ్య బంగాళాఖాతంలో తాజా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, ఇది



రాబోయే 4 రోజులలో పశ్చిమ-వాయువ్య దిశగా దక్షిణ ఒడిశా %ఇ% ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలకు దగ్గరగా వెళ్లే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఆగస్ట్ 29 నుండి అక్టోబర్ రెండు వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు.

# విప్లవ వీరుడు అల్లూరికి వారసులు కమ్యూనిస్టులే

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లివెంకట రమణ




**చింతపల్లి ఆగష్టు 31 పెన్ పవర్**
బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు తరువాత అంతటి పోరాటపటిమను చూపి గిరిజనులకు అన్ని విధాలుగా అండగా నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, అల్లూరి కి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన స్థానిక వర్తక సంఘం భవనంలో నిర్వహించిన అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతంగా ఉండేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎంతమంది అధికారులు మారిన మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీ చెక్కుచెదరని పార్టీగా ఉండేదన్నారు. ఎన్నో భూ పోరాటాల ఫలితంగా ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలిచిందన్నారు. 40 వేల ఎకరాల భూమిని ఈ ప్రాంత ప్రజలకు పంచి ఇచ్చిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అంతటి చరిత్ర కలిగిన పార్టీ నేడు నియోజకవర్గాల పునర్విభజనలో చింతపల్లి నియోజకవర్గం కనుమరుగు కావడంతో భారత కమ్యూనిస్టు పార్టీ చాలావరకు నష్టపోయిందన్నారు. నేటికీ ప్రజల పక్షాన తన గళన్ని వినిపించే పార్టీగా ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీకి గుర్తింపు చెరిగిపోలేదన్నారు. రాష్ట్రంలో వైకాపా హవా కొనసాగినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలలో అంజలి శనివారం పంచాయతీని, ఎర్రబొమ్మల ఎంపీటీసీ స్థానాన్ని సిపిఐ పార్టీ కైవసం చేసుకోవడం ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీకి ఉన్న ప్రజాదరణకు నిదర్శనం అన్నారు. నాటి పోరాటాల ఫలితంగా ఎన్నో గిరి గ్రామాలు ఏర్పడ్డాయి అన్నారు. వాటి గురించి నేటి యువతకు తెలియజేయవలసిన బాధ్యత నాటి పెద్దలపై ఉందన్నారు. బూర్జువా పార్టీలు పుట్టుకొచ్చి నగదు రాజకీయాలు చేయడం వలన యువత వాటికి ఆకర్షితులు అవుతున్నారన్నారు. నగదు రాజకీయాల వలన తాత్కాలికంగా లబ్ది చేకూరినప్పటికీ, భవిష్యత్తు తరాలకు నష్టం జరిగే అవకాశాలు లేకపోలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమల మాట్లాడుతూ సమాజంలో మహిళలకు భద్రత కరువైందన్నారు. వయోభేదం లేకుండా అత్యాచారాలకు హత్యలకు తెగబడుతున్న మానవ మృగాలను మనం చూస్తున్నామన్నారు. కఠినమైన చట్టాలు ఉన్నప్పటికీ ఆ స్థాయిలో శిక్షలు అమలు చేయకపోవడం వలన మానవ మృగాలు పెట్రేగిపోతున్నాయి అన్నారు. ప్రాణాలు పోసే వైద్యురాలిని సైతం పొట్టన పెట్టుకున్న కీచకులు ఉన్న సమాజంలో మనం జీవిస్తున్నందుకు సిగ్గుగా ఉందన్నారు. మహిళలపై అత్యాచారాలు అచ్చలకు తెగబడుతున్న వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చింతపల్లి జికెవిది, కొయ్యూరు మండలాల కార్యదర్శిలు, నాయకులు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3వ తేదీ నుండి ప్రతి మంగళ బుధవారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి టి.మధుసూదన్ రావు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు31**
సెప్టెంబర్ మూడవ తేదీ నుండి ప్రతి మంగళ బుధ వారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గూడెం కొత్తవీధి మండల వ్యవసాయ అధికారి తుచ్చ మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మూడవ తేదీన గూడెం కొత్త వీధిలో ప్రారంభించి మధ్యాహ్నం రింతాడలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నాలుగో తేదీ ఉదయం దామనపల్లి సచివాలయంలో మధ్యాహ్నం వంచుల రైతు భరోసా కేంద్రంలో, పదో తేదీన ఉదయం దేవరపల్లి,మధ్యాహ్నం లకవరపేట సచివాలయాల్లో, 11వ తేదీన ఉదయం సంకడ సచివాలయంలో, మధ్యాహ్నం పెదవలస రైతు భరోసా కేంద్రంలో, 17వ తేదీ జెర్రెల మొండిగడ్డ సచివాలయాల్లో, 18 వ తారీఖున దుప్పులవాడ సీలేరు సచివాలయాల్లో, 24 వ తారీఖున గుమ్మిరేవుల, దారకొండ సచివాలయాల్లో 25వ తేదీన అమ్మవారి దారకొండ, గాలికొండ సచివాలయాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు మీడియాకు తెలిపారు.

## జనసైనికుల క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగష్ట్ 31 )**
సెప్టెంబర్ 2వ తేదీన జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర కార్యక్రమాన్ని జనసేన నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, తుప్పలను తొలగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆటవీశాఖ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో గ్రీన్ కవర్ 50 శాతం మేరకు ఉండేలా ప్రణాళికలు చేస్తామని ప్రకటించారన్నారు. ఆయన ఆలోచలకు అనుగుణంగా శుక్రవారం వనమహోత్సవంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే గ్రీన్ ఆంధ్ర, క్లీన్ ఆంధ్ర లో భాగంగా పరిసరాలు పరిశుభ్రతకు స్వచ్ఛంధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వీటిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, కొప్పాక కళ్యాణ్, బైలు మురళి, కోన నారాయణరావు, నర్సీపట్నం ఐటీ కన్వీనర్ అల్లు నరేష్, బోయిన చిరంజీవి, వాస వెంకటేష్, గూడుపు తాతబాబు, చల్లా చిట్టిబాబు, రామకృష్ణ, పగల కృష్ణ , జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖఅధికారికి సెకెండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల వినతి



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 31**
అల్లూరి జిల్లాలో గల సెకెండ్ గ్రేడ్ ఉపాధ్యాయులందరికి ఆయ మండలాల్లో గల పాఠశాలల్లోనే వర్క్ అడ్జిస్ట్మెంట్ చేయాలని ప్రస్తుతం రాష్ట్రంలో వర్క్ అడ్జస్ట్మెంట్ జరుగుతున్న కారణం వలన అలాగే అల్లూరి జిల్లాలో కూడా వర్క్ అడ్జస్ట్మెంట్ జరుగుతుంది కావున ఈ క్రమంలో మా సెకెండ్ గ్రేడ్ ఉపాధ్యాయులందరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా వర్క్ అడ్జస్ట్మెంట్ జిల్లాలో గల పాఠశాలల్లోనే వర్క్ అడ్జిస్ట్మెంట్ చేయాలని, దూర ప్రాంతాలకు వర్క్ అలెట్మెంట్ చేసినట్లయితే మా సెకెండరి ఉపాధ్యాయులందరితొ పాటు గిరిజన ప్రాంత పాఠశాలల విద్యార్థి విద్యార్థులు చాలా నష్టపోయే పరిస్థితి ఉందని దీనివలన గిరిజన విద్యాభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని కావున సెకెండ్ గ్రేడ్ ఉపాధ్యాయులందరిని అనుకూలమైన గిరిజన ప్రాంతా పాఠశాలలలొనె నియమించాలని కోరుతూ పలువురు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి గారికి వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులను ప్రమోషన్ ఇచ్చి యుపి హై స్కూళ్లలో నియమించాలని వినతి పత్రంలో కోరారు. బీటీఏ నాయకులు జిల్లా అధ్యక్షులు వల్ల సలీం, జనరల్ సెక్రెటరీ కిరణ్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మేశ్వరి, రమేష్, వెంకీ,ఆది, నాగేంద్ర, కోటేశ్వరరావు,రాంబాబు, తదితర ఉపాధ్యాయులు డీఈఓ కు వినతి పత్రం సమర్పించారు.

## మంత్రి నారా లోకేష్‌తో సమావేశం అయిన రాష్ట్ర స్వర్ణకార సంఘం సభ్యులు



**గాజువాక : పెన్ పవర్, ఆగస్టు 31**

విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ తో ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్ ఆదేశానుసారం గాజువాక శాసనసభ్యుడు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ద్వారా రాష్ట్ర సంఘం పి ఆర్ ఓ గుంటపల్లి ప్రసాద్ బేటి అయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల కార్పొరేషన్లు కోసం రాష్ట్రంలో 8 లక్షల మంది స్వర్ణ కుటుంబాలు ఆధారపడిన స్వర్ణకారుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాను అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ ఈ కార్యక్రమం త్వరలోనే మొదలవుతుందని స్వర్ణకారుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని అన్నారు. స్వర్ మంత్రి లోకేష్ కి రాష్ట్ర స్వర్ణకారుల సంఘం తరపున అభినందనలు తెలియజేశారు.

## మంత్రి లోకేష్‌ని కలిసిన కార్పొరేటర్ నరసింహ పాత్రుడు

**గాజువాక, పెన్ పవర్ ఆగస్టు 31**



విశాఖ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వార్డులో జరుగుతున్న, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు. ఇటీవల తెదేపాలో చేరిన కార్పొరేటర్లందరినీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు లోకేష్ కు పరిచయం చేసారు.

## శ్రావణమాసం ఆఖరి శనివారం స్వామి సన్నిధిలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 31**


జీవీఎంసీ పరిధి 65 అవార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, సంతోషి కుమారి దంపతుల నేతృత్వంలో శ్రావణమాసం ఆఖరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరంఆలయ సేవకులు గరికి కోటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధనను జరిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో గరికి రామలక్ష్మి, ఈశ్వర రావు, నానాజీ, పందూరి రామారావు,పండురి సత్యవతి, గౌరుసు రామలక్ష్మి,ఉషారాణి, హిమజ, భవాని, బొబ్బిలి స్వాతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ,నాగమణి, అరుణ, చిన్నమ్మలు, ఎం లక్ష్మి, పద్మావతి, కృష్ణవేణి, కనక, మంగ, సంతోష్, బండారు వరలక్ష్మి, కే భవాని, కొవిరి జానకి, తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు ముందుగా ఇచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు సీఎం కు ధన్యవాదాలు

**-అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం**

**చింతపల్లి ఆగస్టు 31 పెన్ పవర్**

ఈరోజు ఇచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ లో సచివాలయం సిబ్బందితో కలసి లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్న అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం బూత్ కన్వీనర్ దూళి రామకృష్ణ బూత్ కన్వీనర్ గోవింద్ బేత నూక రత్నం పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ ముఖ్యమంత్రి గారికి పెన్షన్ దారులందరూ నెలకు ఒకరోజు ముందుగా పెన్షన్ ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి పెన్షన్ దారులు అందరూ ధన్యవాదాలు తెలపడం జరిగింది మళ్లీ ఇన్నాళ్లకు రామరాజ్యం వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు జయహో చంద్రన్న నినాదాలతో ప్రజలందరూ పులకరించిపోయారు.



# అక్టోబర్ నుండి కొత్త పెన్షన్లు -సభాపతి అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 31)**

నర్సీపట్నం మండలం ధర్మసాగరం పంచాయతీలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ జరుగుతున్న విషయం తెలిసిందే. జడ్పిటిసి సుకల రమణమ్మతో కలిసి అయ్యన్నపాత్రుడు పెన్షన్లను అందించారు. అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులను ఆప్యాయంగా పలకరించి, పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ లో భాగంగా పెన్షన్ 4వేలకు పెంచడం జరిగిందన్నారు. సెప్టెంబర్ ఒకటవ తారీకు ఆదివారం కావడంతో పెన్షనర్లు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. అక్టోబర్ నెల నుండి కొత్త పెన్షన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని, అదేవిధంగా అనర్హులను గుర్తించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. డ్వాక్రా మహిళలు, వివిధ శాఖల అధికారులు ఒక్కొక్కరు రెండు లేదా మూడు మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు. హరితాంధ్రప్రదేశ్ లక్ష్యాలను సాధించడానికి అందరూ దృఢ



సంకల్పంతో మొక్కల పెంచాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీలలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాలని నిర్ణయించామన్నారు. కూటమి నాయకులతో కలిసి అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈరోజు శనివారం రాత్రి ఎంత సమయం అయినా పెన్షన్లు



పంపిణీ పూర్తి చేయాలని, మరికొన్ని మిగిలినట్లయితే సోమవారం పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్ణయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నతో పాటు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఒక్క రోజు ముందే పెన్షన్ పండుగ

### ఒకటో తారీకు ఆదివారం కావడంతో 31వ తేదీన పంపిణి

### 87వ వార్డ్ లో పెన్షన్ పంపిణిలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్





**గాజువాక:పెన్ పవర్,ఆగస్టు 31**

రాష్ట్రమంతా ఒకరోజు ముందే పండగ వాతావరణం వొచిందని రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం అన్నారు. ఈ సందర్భంగా 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి గ్రామంలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఒక్క రోజులోనే పెన్షన్ పంపిణీ చేయాలని, ఒకటో తారీకు ఆదివారం కావడంతో 31వ తారీకున పంపిణీ చేయాలని,గత ప్రభుత్వంలా కాకుండా అధికారంలోకి రాగానే వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, జనసేన అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు,వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు కళ్ళేపల్లి శ్రీనివాస్ వర్మ, జాన్ రమేష్, ఇందిరా ప్రియదర్శిని,సూరిబాబు,కళ్యాణ్ చక్రవర్తి, కర్రి కృష్ణ, బొండా మహేష్, బొండా అప్పలనాయుడు,సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు, మహిళలు,కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

**సర్కిల్ పోలీస్ ఇనిస్పెక్టర్ హిమగిరి**



**అరకులోయ పెన్ పవర్ 31**

అరకులోయ నియోజకవర్గం మూడు మండలాలు,ఆరకులోయ, అనంతగిరి, డుంబ్రిగూడ మండలాల్లో వినాయక చవితి పండగలో విగ్రహాల వినాయక చవితి నవరాత్రి ఏర్పాట్లకు పోలీసు అనుమతులు తప్పని సరిగా పొందాలని సీఐ.హిమగిరి శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల నిర్వాహకులు అధికారులు , ప్రజలతో కలిసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులు పొందాలని, అధికార వెబ్ సైట్ అనుమతి పొందిన తర్వాతే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గణపతి మండప నిర్వహకులు పాటించవలసిన ముక్యమైన సూచనలు. గ ణ ప తి మండపమునకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవరు అనవసరముగా ముట్టకుండా చూడవలెను. షార్ట్ సర్క్యూట్ కాకుండా వైరు కనెక్షన్ సరిగా అమర్చి ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనవలెను. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వా డకూడదు. కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రి పూట మండపములో నిద్రించాలి. మండపం వద్ద టపాకాయలు, అగ్నికి కారణమగు వస్తువులను ఉండనీయరాదు. మండపం వద్ద జరుపు కార్యక్రమాలు రోడ్డుపై పోయే వారికి అసౌకర్యం కలిగించకుండా చూసుకునవలెను. ఒక వాలంటీర్ జన సమూహంలో క్రమబద్ధీకరించినట్లు మండప నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపం వద్ద కొత్త వస్తువులు బ్యాగులు బ్రీఫ్ కేసులు,బొమ్మలు తదితర అనుమానస్పద వస్తువులు ఉన్నచో అట్టి వాటిలో ప్రేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందని, అందువలన మండప నిర్వాహకులు ప్రతిరోజు మండపంలో సోదా చేసి వాటిని పరిశీలించి ఏదైనా అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియపరచవలెను. మండపం దగ్గరలో ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా మండప నిర్వహకులు జాగ్రత్తలు తీసుకొనవలెను. మండపం వద్ద వాహనము ఒక రోజు కంటే ఎక్కువ కాలము పార్క్ చేయబడి ఉండి అనుమానాస్పదంగా కనిపించినచో అట్టి విషయాన్ని పోలీసు వారికి తెలియజేయవలెను. నిబంధనలకు అనుగుణంగా లౌడ్ స్పీకర్లను కచ్చితంగా రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వినియోగించరాదని పోలీసులు హెచ్చరించారు, నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖ పరమైన, చట్టపరమైన చర్యలు తప్పదని వారు హెచ్చరించారు.

# ప్రభుత్వ పథకాలు అమలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్త వీధి, పెన్ పవర్,ఆగస్టు 31**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సక్రమ అమలకు, పర్యవేక్షణకు జిల్లాలోని 22 మండలాలకు మండల ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పాడేరు డివిజన్లో ముంచంగిపుట్టు మండలానికి గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ కొండలరావును, పెదబయలు మండలానికి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. వేణుగోపాలరావును, డుంబ్రిగూడ మండలానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. డి.ఎస్ నందు,అరకు వ్యాలీ మండలానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ రావును,హుకుంపేట మండలానికి జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావును, అనంతగిరి మండలానికి ప్రత్యేక ఉపకారక్టర్ వివిఎస్ శర్మని, పాడేరు మండలానికి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. మురళిని,జి.మాడుగుల మండలానికి డ్వామా పిడి ఎం. శివయ్యను,చింతపల్లి మండలానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ పి.లీలా కృష్ణను, జీకే వీధి మండలానికి ఆర్ అండ్ బి ఇఇ పి. బాలసుందర్ బాబు, కొయ్యూరు మండలానికి హౌసింగ్ పిడి బి.శ్రీనివాసును, మండల ప్రత్యేక అధికారులు గా నియమించారు. రంపచోడవరం డివిజన్లో రంపచోడవరం మండలానికి వర్షం వద్దకు శాఖ ఉపసంచాలకు అహ్మద్ షరీఫ్ షేక్, దేవీపట్నం మండలానికి గిరిజన సంక్షేమ శాఖ ఈ జి డేవిడ్ రాజు, వైరాంగూర మండలానికి ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ కె చిట్టిబాబు, రాజవొమ్మంగి మండలానికి ప్రత్యేక ఉప కలెక్టర్ ఇ.జాన్ బాబు, అడ్డతీగల మండలానికి గిరిజన సంక్షేమ డిఇఇ నాగరాజు,మారేడుమిల్లి మండలానికి డిఇఇ చైతన్య గంగవరం మండలానికి డివిజనల్ పంచాయతీ అధికారి జి ఎల్ ఎన్ వి రాఘవేంద్ర మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డారు. చింతూరు డివిజన్లో వీఆర్పురం మండలానికి పంచాయతీరాజ్ ఏఈ పి రామకృష్ణారెడ్డి, చింతూరు మండలానికి ప్రత్యేక కలెక్టర్ పి అంబేద్కర్, కూనవరం మండలానికి ప్రత్యేక ఉప కలెక్టర్ జి.లక్ష్మీపతి, ఎటపాక మండలానికి గిరిజన సంక్షేమ ఇ ఇ జి. మురళి ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డారు. వీరందరూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు నిర్దేశిత లబ్ధిదారులకు చేరుతున్నది లేనిది పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కేంద్ర ప్రభుత్వము కార్పొరేట్లకు సొమ్ము దోచిపెట్టడమే నరేంద్ర మోడీ నైజం

### సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి

**చింతపల్లి ఆగస్టు 31 పెన్ పవర్**

పెట్రోల్, డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురాకుండా కార్పొరేట్ దిగ్గజాలకు సొమ్ము దోచిపెట్టె ధోరణిలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వర్తక సంఘం భవనంలో అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ పార్టీ కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల లతో కలసి విచ్చేసిన ఆయన పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రికార్డును సమం చేసినప్పటికీ నాటి దేశం యొక్క పరిస్థితి వేరు, నేడు దేశం యొక్క పరిస్థితి వేరు. నాడు ఖజానాలో ఒక్క రూపాయిలు కూడా లేనప్పటికీ జవహర్ లాల్ నెహ్రూ ఈ దేశాన్ని ఏ విధంగా పునర్ నిర్మించాడు అన్నది వేరు. ఆ స్థాయికి నరేంద్ర మోడీ ఎన్నటికి చేరుకోలేడన్నది జగమెరిగిన సత్యం. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ సంపదను కొద్దిమంది కార్పొరేటర్లకు ఎలా దోచి పెట్టాలని చాలా ఉత్సాహాన్ని చూపిస్తున్నారని విమర్శించారు. ఆ క్రమంలోనే కుబేరునిగా ముందు వరసలో ఉన్న ముఖేష్ అంబానీ ని మించి నేడు ఆదాని ముందుకు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశ సంపద సృష్టిలో కొద్దిమంది కార్పొరేట్ల సంఖ్య పెరుగుతుంది తప్ప సామాన్య ప్రజలకు ఉన్నటువంటి




ఉపాధి ఆదాయాలు కోల్పోయి అత్యంత నిరుపేదలుగా మారి ఆకలితో అలమటించేటటువంటి స్థితిలో ఎక్కువ మంది ప్రజలు జీవిస్తున్న దేశంగా భారత దేశం ఘనతకు ఎక్కిందన్నారు. ఆఫ్రికా ఖండంలో ఉన్నటువంటి దేశాలు ప్రపంచంలోనే ఆకలితో అమలు అలమటించే ప్రజలు ఎక్కువగా ఉన్న దేశాల స్థానాలలో ఉండేవన్నారు అటువంటి వాటిని తోసి రాజని భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలు ప్రపంచంలోనే ఆకలితో అలవండించేటటువంటి జీవితం సాగిస్తున్నారని నిర్ధారణ అయిందన్నారు. సామాన్యుడు సంపాదించే సంపాదనలో 62 శాతం పన్నుల రూపంలోనే ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందనీ, సామాన్యులను కనికరించండని ప్రజలంతా వేడుకున్న ఈరోజు కేంద్రంలో మూడవసారి నాయకత్వం వహిస్తున్న సంకీర్ణ ప్రభుత్వంలోని ప్రధాని నరేంద్ర మోడీ సంకీర్ణ ధర్మాన్ని కూడా పాటించే స్థితిలో లేకుండా పాత పద్ధతుల్లోనే ఆయన పరిపాలన సాగిస్తున్న నేపథ్యంలో నిత్యవసర సరుకుల ధరలు సైతం నింగికి ఎగిసాయని, వాటిని నియంత్రించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు జిఎస్టి పరిధిలోకి తేవాలన్న డిమాండ్తో దేశవ్యాప్తంగా సెప్టెంబర్ ఒకటి నుంచి ఆరవ తారీకు వరకు పెరుగుతున్న నిత్యవసర సరకుల ధరలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు, ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు దీసరి బిమలమ్మ, జికేవీధి మండల కార్యదర్శి, కంకిపాటి సత్తిబాబు, చింతపల్లి మాజీ ఉపసర్పంచ్ గంజారి రమణ, చింతపల్లి, జికేవిది, కొయ్యూరు మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీ.ఎస్సా.ర్ తో విద్య, వైద్య రంగంలో సేవలను విస్తృతం చేద్దాం..

## పారిశ్రామికవేత్తలతో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## కే.జీ.హెచ్ లో బర్న్ వార్డును ఆధునికీకరిం చేందుకు, సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుందామని వెల్లడి





**విశాఖ సిటి పెన్ పవర్, ఆగస్టు 31 :**
సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో జిల్లాలోని విద్య, వైద్య రంగ సేవలను మరింత విస్తృతం చేద్దామని, దీనికి పారిశ్రామి కవేత్తలంతా మంచి మనసుతో ముందుకు రావాలని, పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు. ప్రధానంగా స్థానిక ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిధులను వెచ్చించాలని సూచించారు. ప్రతి పైసాకు లెక్క ఉంటుందని, అంతా పారదర్శకతకు లోబడే జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తలో కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సీఎస్సార్ నిధుల వినియోగం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు.జిల్లాలోని స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిధులను వెచ్చించాల్సి ఉందని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం తరఫును ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ సమావేశంలో భాగంగా పేర్కొన్నారు. కేజీహెచ్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ఘోష, టీబీ, ఈఎన్టీ తదితర ఆసుపత్రుల్లో మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుందామని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో వసతుల కల్పనకు సరైన విధంగా నిధులను కేటాయించి ముందుకెళ్లామన్నారు. క్రీడా మైదానాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఖర్చు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లు విరివిగా ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. స్మార్ట్ క్లాస్ రూమ్లు, టాయిలెట్లు, ఆధునిక వసతులతో కూడిన పరికరాలను ప్రత్యేకంగా సమకూర్చేందుకు, ఉత్తమ విద్యార్థులను, క్రీడాకారులను తయారు చేసేందుకు కలిసి కట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. భవిత కేంద్రాలను ఆధునికీకరించి సేవలను విస్తృతం చేసేందుకు సీఎస్సార్ నిధులు తప్పకుండా దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీవీఎంసీ చెత్తను సేకరించేందుకు ఆధునిక పరికరాలు కావాల్సి ఉందని చెప్పారు. అలాగే అగ్నిమాపక శాఖలో కూడా ప్రమాదాలను ఎదుర్కొనేందుకు వీలుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలను సమకూర్చాల్సి ఉందని గుర్తు చేశారు.కే.జీ.హెచ్లో. బర్న్ వార్డును ఆధునికీ కరించి సేవలను విస్తృతం చేయాలి,స్థానిక కేజీహెచ్లో బర్న్ వార్డును ఆధునికీకరించి సేవల ను విస్తృతం చేయాల్సి ఉందని, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చాల్సి ఉందని చెప్పారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో బాధితు లకు చికిత్స అందించటంలో కాస్త ఇబ్బంది కలిగిందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్య త్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేజీహెచ్ లో ఆధునిక వసతులతో కూడిన బర్న్ వార్డును అందుబాటులోకి తీసుకువద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు.పచ్చదనం పెంపొందిం చేందుకు కృషి చేయాలి,జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు, పర్యావరణ పరిరక్షణకు పారిశ్రామిక వేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటే ప్రక్రియను నిరంతరం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం – మనంలో భాగంగా కోటి మొక్కలు నాటే ప్రక్రియలో అందరం భాగస్వామ్యం అవుదామన్నారు. నవంబర్ మాసాంతం నాటికి జిల్లాలో ప్రతి చోటా విరివిగా మొక్కలు నాటుదామని పేర్కొన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలోని చర్చించుకున్న అంశాలపై వీలైనంత త్వరగా కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వేత్తలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, పరిశ్రమల శాఖ ఏడీ, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జనసైనికులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 31**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య సూచనల మేరకు గూడెం కొత్తవీధి మండలంలోని ఉన్న జనసేన పార్టీ నాయకులు పలు ప్రాంతాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్, గూడెం కొత్త వీధి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జీకే వీధిలో ఉన్న చెత్తను తొలగించి, శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, పార్టీ అధిష్టానం సూచనల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఒకటి రెండవ తేదీల్లో కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గొర్లె వీర వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్, బూత్ కన్వీనర్ కడుతూరి పరమేశ్వరరావు, సీనియర్ నాయకులు నాడెల సత్య రావు, సురకత్తి నాగేశ్వరరావు, ముక్కలి తేజ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల సమక్షంలో పింఛన్ల పంపిణీ

**స్టాఫ్ రిపోర్టర్,జి.మాడుగుల,**
**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 31**
అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల మండలం బోయితీలి పంచాయతీలో ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో ఎన్టీఆర్ పెన్షన్ కానుక ను లబ్ధిదారులకు అందించటం జరిగింది. బోయితిలి పంచాయతీ పరిధిలో టిడిపి ఎంపిటిసి లొంబూరు అప్పలరాజు, మాజీ సర్పంచ్ కిడారి బీమ్ బాబు, బూత్ ఇంచార్జ్ కిడారి రమేష్, యూనిట్ ఇంచార్జ్ గేదెల వెంకటరావు సమక్షంలో సచివాలయం సిబ్బంది పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలకు 250 రూపాయలు పెంచుకుంటూ పోతూ చివరకు 3000 రూపాయలు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలను కూడా ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ రత్నం, వెల్ఫేర్ రత్నం, డిజిటల్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన పనికి బిల్లులు అడిగితే...కమిషన్లకై వేధింపులు

## ఇంజనీరింగ్ అధికారిపై కాంట్రాక్టర్ ధ్వజం

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 31**
తన చేతులు తడపనిదే, చేతలు ఉండబోవంటూ, కమిషన్ల కోసం మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ తనను వేధిస్తున్నారంటూ మండలంలోని దొడ్డవరం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు తీవ్రస్థాయిలో ఆరోపించారు. తాను గత కొన్నేళ్లుగా వివిధ ప్రభుత్వ డెవలప్మెంట్ కాంట్రాక్టు పనులను చేస్తూ జీవన ఉపాధి సాగిస్తున్నానని, అయితే తాను చేసిన కాంట్రాక్ట్ పనులకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు తనకు కమిషన్లు ముట్ట చెప్పాలని ఎస్ఎంఐ జెయి రామకృష్ణ డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రూ. 10 లక్షలతో తాను తాను చేసిన బూదరాళ్ల దూరపాలం చెక్ డాం పనికి సంబంధించి, బిల్లులు చెల్లించకుండానే, చనిపోయిన తన కుమారుడికి బిల్లులు అందించానంటూ జెయి రామకృష్ణ బుకాయిస్తున్నారని ఆరోపించారు. రూ. 5 లక్షల దొడ్డవరం అంగన్వాడి బిల్డింగ్ పనికి సంబంధించి, తనకు సగం కమిషన్ గా



ఇవ్వాలని జేఈ డిమాండ్ చేసారన్నారు. రాజేంద్రపాలెం భవనానికి సంబంధించి తనకు రావాల్సిన రూ. 4 లక్షలు బిల్లులు చెల్లించకుండా జెయి రామకృష్ణ వేధిస్తున్నారన్నారు. యు.చీడిపాలెంలో రూ. 10 లక్షలతో నిర్మించిన రైతు భరోసా భవనానికి సంబంధించి, తనకు సగం మాత్రమే బిల్లులు చెల్లించి, మిగతా ఇవ్వడానికి కమిషన్లు అడుగుతున్నారని కాంట్రాక్టర్ రాజబాబు ఆరోపించారు. ఇంకా మండలంలో తాను చేపట్టిన పలు గ్రామాలలోని కమ్యూనిటీ హాళ్లు, కల్వర్ట్ లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి, మండల పరిషత్ కార్యాలయ మరమ్మతులు పనులకు సంబంధించి బిల్లులు రావాల్సి ఉన్నప్పటికీ జెయి తనను కమిషన్ల కోసం వేధిస్తూ బిల్లులు చెల్లించడం లేదని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కాంట్రాక్టర్ రాజబాబు కోరుతున్నారు.

# ఎసెన్షియ ప్రమాదంలో చనిపోయిన వారికి పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించాం

## బొత్స సత్యనారాయణ శాసన మండలి ప్రతిపక్ష



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 31,:**
బొత్స సత్యనారాయణ శాసన మండలి ప్రతిపక్ష పార్టీ నేత మాట్లాడుతూ ఎసెన్షియ ప్రమాదం లో చనిపోయిన వారికి పార్టీ తరపున ఆర్థిక సహా యం అందించాం చనిపోయిన వారికి ఐదు లక్షలు, గాయపడిన వారికి లక్ష రూపాయలు అందజేశాము వర్షాలు పడుతున్న నేపథ్యంలో వై.ఎస్.ఆర్సీ.పీ శ్రేణులు సహాయక కార్యక్రమా ల్లో పాల్గొనాలని వై.ఎస్ జగన్ ఆదేశించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి ఏదో ఒక చోటా విద్యార్థులు అస్వస్థతకు గురవు తున్నారు కూటమి వచ్చిన తర్వాత 2000 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఇబ్బంది పడ్డారు ఫుడ్ పాయిజన్కు గత ప్రభుత్వ వైఫల్యమని అంటున్నారు మొదటి సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం అప్రమ త్తం అయి ఉంటే రెండవ సంఘటన జరిగేది కాదు అల్లూరి జిల్లాలో 60 మంది విద్యార్థులు ఆనారోగ్యం బారిన పడ్డారు ప్రభుత్వం విద్య వ్యవస్థ ఏమి చేస్తుంది మళ్లీ ఇటువంటి సంఘ టనలు పున రావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి గుడ్లవల్లేరు లో ఆడ పిల్లల హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు ఇప్పటికీ ఎవరి పైనా చర్యలు తీసుకున్నారా 300 మంది విద్యార్థులు ఎంత క్షోభ అనుభ విస్తారు బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు కోసం ఎన్ని రోజుకు విచారణ చేస్తారు సీసీ కెమెరాలు బాత్ రూమ్ లో లేకపోతే విద్యార్థులు ఎందుకు ధర్నాలు చేస్తున్నారు వీడియో స్ ఎందుకు బైటకు వచ్చాయి చంద్రబాబు లోకేష్ అక్కడ ఏమి జరగలేదని చెప్పగలరా వైఎస్ఆర్సీపీ పాలనలో ఎక్కడ ఇటువంటి సంఘటనలు జరగలేదు విశాఖ లో లోకేష్ విద్యా ర్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు 47 వేల క్లాస్ రూమ్ లను గత ప్రభుత్వం డిజటలైజేషన్ చేసింది. 20 వేల క్లాస్ రూమ్ లో టీవీల ఏర్పాటు చేశాము విద్యార్థుల కోసం ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టింది అన్ని వసతులను చూసి లోకేష్ మెచ్చుకున్నారు ఇది గత ప్రభుత్వ ఘనత విద్యార్థుల చదువు కోసం అమ్మఒడి పేరుతో తల్లుల ఖాతాలో డబ్బులు వేశారు కనీసం ఒక్క విద్యార్థికి ప్రభుత్వం డబ్బులు వేయలేదు.పార్టీ నేత మాట్లాడుతూ ఎసెన్షియ ప్రమాదం లో చనిపోయిన వారికి పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించాం చనిపోయిన వారికి ఐదు లక్షలు, గాయపడిన వారికి లక్ష రూపాయలు అందజేశాము వర్షాలు పడుతున్న నేపథ్యంలో వైఎస్ఆర్సీపీ శ్రేణులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని వైఎస్ జగన్ ఆదేశించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి ఏదో ఒక చోటా విద్యార్థులు అస్వస్థతకు గురవు తున్నారు కూటమి వచ్చిన తర్వాత 2000 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఇబ్బంది పడ్డారు ఫుడ్ పాయిజన్ కు గత ప్రభుత్వ వైఫల్యమని అంటున్నారు మొదటి సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం అప్రమత్తం అయి ఉంటే రెండవ సంఘటన జరిగేది కాదు అల్లూరి జిల్లాలో 60 మంది విద్యార్థులు ఆనారోగ్యం బారిన పడ్డారు ప్రభుత్వం విద్య వ్యవస్థ ఏమి చేస్తుంది మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి గుడ్లవల్లేరు లో ఆడ పిల్లల హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు ఇప్పటికీ ఎవరి పైనా చర్యలు తీసుకున్నారా 300 మంది విద్యార్థులు ఎంత క్షోభ అనుభ విస్తారు బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు కోసం ఎన్ని రోజుకు విచారణ చేస్తారు సీసీ కెమెరాలు బాత్ రూమ్ లో లేకపోతే విద్యార్థులు ఎందుకు ధర్నాలు చేస్తున్నారు వీడియో స్ ఎందుకు బైటకు వచ్చాయి చంద్రబాబు లోకేష్ అక్కడ ఏమి జరగలేదని చెప్పగలరా వైఎస్ఆర్సీపీ పాలనలో ఎక్కడ ఇటువంటి సంఘటనలు జరగలేదు విశాఖ లో లోకేష్ విద్యా ర్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు 47 వేల క్లాస్ రూమ్ లను గత ప్రభుత్వ%ళి% డిజటలైజేషన్ చేసింది 20 వేల క్లాస్ రూమ్ లో టీవీల ఏర్పాటు చేశాము విద్యార్థుల కోసం ఇంగ్లీష్ మీడియం ను ప్రవేశపెట్టింది అన్ని వసతులను చూసి లోకేష్ మెచ్చుకున్నారు ఇది గత ప్రభుత్వ ఘనత విద్యార్థుల చదువు కోసం అమ్మఒడి పేరుతో తల్లుల ఖాతాలో డబ్బులు వేశారు కనీసం ఒక్క విద్యార్థికి ప్రభుత్వం డబ్బులు వేయలేదు.

## 66 వార్డులోఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ





**గాజువాక: పెన్ పవర్ ఆగస్టు 31**
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు 66 వార్డ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ అధ్యక్షతన సచివాలయ సిబ్బంది తో కలిసి సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు . పెన్షన్లు పంచుతా ఉంటే అవ్వ తాతలలో దివ్యాంగులలో ఆనందంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమం చాలా బాగుందని హర్షిస్తున్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , తెలుగుదేశం పార్టీ నాయకులు , జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ,పార్టీల అభిమానులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో పింఛన్లు పంపిణీ



**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 31**
11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో వార్డు పరిధిలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెంక్షన్స్ అందించడం జరిగింది.1వ తేది ఆదివారం సెలవు దినం కావడం తో ముందు గానే వితంతువులకు, వికలాంగులకు, వృద్దులకు, ట్రాన్సండర్ లకు, డయాల్సిస్ పేసెంట్స్ లకు,ఒంటరి మహిళలకు వర్షం పడుతున్నప్పటికి ఇంటివద్దకే వెళ్లి పెంక్షన్స్ అందజేశారు.

## జాబ్ మేళా గోడపత్రిక ఆవిష్కరణ

**అరకులోయ పెన్ పవర్ 31**
అరకులోయలో మండల కేంద్రంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి ,ఆయన మాట్లాడతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్ డి సి) జిల్లా ఉపాధి కార్యాలయం సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యంలో ఐ టి ఐ కాలేజీ అరకులోయలో సెప్టెంబర్ 3వ తేదీన (మంగళవారం) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు 5. కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు శనివారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి. ప్రశాంత్ కుమార్,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఎస్ ఆర్, ఎం ఐ ఎస్, అధికారి, నవీన్, స్కిల్ కాలేజీ కోఆర్డినేటర్,మధు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు, ఈ జాబ్ మేళాలో "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్,ముతూట్ ఫైనాన్స్, మోడరన్ వీర్ సెక్యూరిటి సర్వీసెస్, మదర్, ఫాదర్, ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయినీ, వారు తెలిపారు, కావున జిల్లాలోని 18 సంవత్సరాలు నుండి 30 సంవత్సరాలు మధ్య గల ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు, విద్యా అర్హత ధ్రువపత్రాలతో హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.



## ముంచంగిపుట్టు మండలంలో 5387 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి

ఒకరోజు ముందుగానే సెప్టెంబర్ నెల పింఛన్లు

-ఎంపీడీఓ కే కిరణ్ కుమార్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు31**

మండలంలో అర్హులైన 6250 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులకు గాను 5387 మంది లబ్ధిదారులకు శనివారం పెన్షన్ పంపిణీ చేసినట్టు మండల అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 23 పంచాయతీలో గల లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు గ్రామసచివాలయాల సిబ్బంది ద్వారా శనివారం పంపిణీ చేశామని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబరు నెల పింఛన్లు ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు తమ సిబ్బంది అందజేశారని అన్నారు. మిగిలిన పెన్షన్ లబ్ధిదారులకు సోమవారం గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు పింఛన్లు అందనివారు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, తమ సిబ్బంది ద్వారా సోమవారం నేరుగా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. సెప్టెంబర్ 1 ఆదివారం కావడం, ఆరోజు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ మేర నిర్ణయం తీసుకోవడం గమనార్హం. జోరు వర్షంలో కూడ ఒక్కరోజులోనే మండలంలో 86శాతనికి పైగా పింఛన్లు పంపిణీ చేసిన తమ సిబ్బందికి ఎంపీడీవో కిరణ్ కుమార్ అభినందించారు.

## సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎనలేనిది

సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే.వీ సత్యనారాయణమూర్తి




**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు/చింతపల్లి/ గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు 31**

సమాజంలో జరుగుతున్న మార్పులతో పాటు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి అన్నారు.మండల కేంద్రంలో సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజంలో విలేకరుల పాత్ర చాలా కీలకమైంది అన్నారు. అటు ప్రభుత్వానికి,ఇటు అధికారులకు ప్రజల సమస్యలను తెలియజేయడంలో పాత్రికేయులు పోషిస్తున్న పాత్ర ఎనలేనిదన్నారు.ఎటువంటి వేతనాలు లేకపోయినప్పటికీ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీస్తూ,లాభాపేక్ష లేకుండా సమాజాభివృద్ధికి కృషి చేసే వారిలో విలేకరులే మొదటివారన్నారు. సమాజాభివృద్ధికి,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విలేకరులను సత్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం తమ కథనాలతో ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ విభిన్న కథనాలతో నిత్యం వార్తా సేకరణలో ఉంటూ విశాలాంధ్ర పత్రికకు మన్య ప్రాంతంలో మంచి గుర్తింపు తీసుకువచ్చిన స్థానిక విశాలాంధ్ర పాత్రికేయుడు షేక్ కాసింవల్లి, జీ.కే వీధి విశాలాంధ్ర పాత్రికేయుడు గబులంగి హనుమంతరావు లను సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో చింతపల్లి జీ.కే వీధి మండలాల కార్యదర్శులు పేట్ల పోతురాజు,కంకిపాటి సత్తిబాబులు దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన సభాపతి

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగష్ట్ 31)**

నర్సీపట్నం ప్రభుత్వం డిగ్రీ కళాశాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలకు సంబంధించిన విద్యాబోధన, ఇతర అవసరాలపై ప్రిన్సిపాల్ రాజును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిల కోసం నిలిచిపోయిన టాయిలెట్లను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. పర్యటనలో భాగంగా, స్పీకర్ మొక్కలు నాటారు. అలాగే జిమ్ ను అందుబాటులోకి తీసుకురావడం కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న సైకిల్ స్టాండ్ ను కొత్త రేకులు వేసి మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజు కంప్యూటర్లు, పోడియం, ఫర్నిచర్, మైక్ సెట్ వంటి సదుపాయాల గురించి తెలియజేసారు. ప్రిన్సిపల్ అడిగిన సదుపాయాలు వీలైనంత త్వరగా కాలేజీకి అందుబాటులోకి తీసుకొస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నతో పాటు జనసేన నాయకుడు రాజాన సూర్యచంద్ర పాల్గొన్నారు.



# ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్లే ఇంత ఘోరం జరిగింది

బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, అరుకు వేలి,పెన్ పవర్, ఆగస్టు 31**

అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడ మండలంలోని జాముగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి అస్వస్థతకు గురైన విద్యార్థులకు ముందుగా పాఠశాలను సందర్శించి అనంతరం అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు పరామర్శించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులను మరియు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులతో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... హెచ్.ఎం. నుంచి డి.డి. వరకు అందరూ బాధ్యతరహితంగా వ్యవహరించడం వల్లే ఇంత ఘోరం జరిగిందని,అందరు మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన డి.డి. నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని, హస్టల్లో హెచ్.ఎం, వార్డెన్ రికార్డులు తనిఖీ చేస్తే ఒక్క రికార్డు కూడా సక్రమంగా లేదన్నారు.మెనూ, అటెండెన్స్ అలాగే రేషన్ రికార్డు కూడా సక్రమంగా లేదని,ఏ రికార్డు కూడా సక్రమంగా లేదు. వీటిని తనిఖీ చేసి జాగ్రత్తగా పర్యవేక్షించవలసిన బాధ్యతగా డి.డిది, మరేం చేస్తున్నారని ప్రశ్నించారు.కోడిగుడ్లు సప్లై చేసే వెండర్ వారానికి ఒకసారి సప్లై చేయాలి కానీ, ఆయన పదిహేను రోజులకొకసారి సప్లై చేస్తున్నారు.ఆ పాడైపోయిన కుళ్లిన కోడిగుడ్లు పిల్లలకు పెడుతున్నారు.అలాగే మార్కెట్ నుంచి పాడైపోయిన కూరగాయల్ని పిల్లలకు పెడుతున్నారు.ఇది ప్రమాదానికి కారణమైందని అన్నారు.మూడు నెలల క్రితం పాడైపోయినటువంటి వాటర్ ఫిల్టర్ ని ఇప్పుడుకి కూడా బాగు చేయలేదు.విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన దాన్ని పట్టించుకునే పాపాన పోలేదు.హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడితే మెనూ సక్రమంగా పెట్టడం లేదని విద్యార్థులు వాపోయ్యారు.తల్లిదండ్రులైతే భయబ్రాంతులకు గురయ్యారు. సకాలానికి కలెక్టర్, ఐటిడిఏ పివో స్పందించబట్టి చాలా ప్రమాదం తప్పిందని, కలెక్టర్, పివో రైట్ టైంలో స్పందించి, వెంటనే విద్యార్థులకు సరైనటువంటి చికిత్స చేయగలిగారు. దాంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. బాధ్యులైనటువంటి అధికారుల మీద వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా, ఈ హస్టల్లో బహిర్గతమైంది కాబట్టి బయటికి వచ్చింది. ఏజెన్సీలో చాలా హస్టల్లో ఇదే పరిస్థితి ఉందని, దిన్నీ చక్కదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారుల మీద ఉందని అన్నారు. కలెక్టర్ తో మాట్లాడినప్పుడు కలెక్టర్ దిన్నీ సీరియస్ గా తీసుకుంటామన్నారని, ఒక సీనియర్ అధికారిని దిన్నీ మీద విచారణ అధికారిగా ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో విచారించి బాధ్యుల మీద చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారన్నారు. అధికారుల అలసత్వం, ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే విద్యా వ్యవస్థ సర్వనాశనమైపోయిందని, విద్యార్థులు రోడ్లెక్కె పరిస్థితి వచ్చింది. అమ్మ ఒడి పోయింది, ఆసరా పోయింది.. ఇలా అన్ని పోతున్నాయన్నారు. చివరికి విద్యా వ్యవస్థ సర్వనాశనమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ కుంభా రవిబాబు తో పాటు వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నరావు, వైఎస్సార్సీపీ నాయకులు గుడివాడ ప్రకాష్ రావు, తాంగుల రాందాస్, విజయ్ కుమార్, రాము నాయుడు, కామరాజు, సుబ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది.

జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 31**

జీ.వీ.ఎం.సీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని జీ.వీ.ఎం.సీ అదనపు కమిష నర్ ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీలో వివిధ హోదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న 17 మంది జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులను ఉన్నతాధి కారులతో కలసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు జివిఎంసిలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సమయములో, సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని అలాగే చిరు స్థాయి నుండి అసిస్టెంట్ కమిషనర్ గా పని చేసిన పి.రమేష్ జీవితం అంతా సంస్థ సేవ కొరకే అందించారని కొనియాడారు. ఇక వారి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అదనపు కమీషనర్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి జీవీఎంసీ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఉదయం నుండి రాత్రి వరకు రోడ్లపై, కార్యాలయాలలో పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారని అటువంటి ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారిని సగౌరవంగా జివిఎంసి గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు.తదుపరి ప్రాజెక్టు డైరెక్టర్ పి.డి. యు.సి.డి ఫణి రామ్ మాట్లాడు తూ ఉద్యోగంలో చేరినప్పుడే ఉద్యోగ విరమణ కూడా ఉంటుందని, ప్రజలకు మంచి సేవ చేసి ఉద్యోగ విరమణ పొందడం ఒక అదృష్టంగా భావించాలన్నారు. అలాగే ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగేం దుకు సహకరించు కోవాలన్నారు. మిత్రుడు రమేష్ కు కమిషనర్ అయ్యే అవకాశం వచ్చిన ప్పటికీ కుటుంబం కారణాల వలన వెళ్ళలేకపో యారని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన రమేష్ మాట్లాడుతూ ఏమీ తెలియని వయసులో ఉద్యోగంలో చేరి అధికా రులు చెప్పిన ప్రతి పని చేస్తూ అధికారుల మన్నలను పొందుతూ నేడు అసిస్టెంట్ కమిష నర్ హోదాలో పదవీ విరమణ పొందుతున్నా నని అలాగే జీవీఎంసీ కి ఆదాయాన్ని పెంచేందు కు నా దిగువ స్థాయి అధికారులు, సిబ్బంది ఎంతో నాకు సహకరించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం సర్వీస్ అనేది దేవుడు ఇచ్చిన వరమని ఇది మంచి అవకాశం గా భావించి ప్రజలకు మంచి సేవలు అందిం చాలని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు, ఉద్యోగులకు ప్రావిడెంట్ సొమ్మును 1 కోటి 23 లక్షల 60 వేల రూపాయ లను అధికారులు అందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసరు పి.పద్మజ, పర్యవేక్షకులు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# 27న ప్రతిభా ప్రహ్లాద్‌కు 'వైశాఖీ జీవనసాఫల్య పురస్కారం





**విశాఖ కల్చరల్, పెన్ పవర్ ఆగస్టు 31:**

అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన భరతనాట్య నాట్యనిపుణురాలు ప్రతిభా ప్రహ్లాద్ ప్రతిష్ఠాత్మక 'వైశాఖీ జీవనసాఫల్య పురస్కారం-2024స కు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ నృత్యోత్సవాల నిర్వహణలో ప్రసిద్ధిపొందిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ(ఎన్ఎండీఏ) ఆధ్వర్యాన కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 27,28,29 తేదీలలోజరుగనున్న16వ అఖిలభారత శాస్త్రీయ నృత్యోత్సం 'వైశాఖీ నృత్యోత్సవ్స సన్నాహాలు మొదలయ్యాయి. దేశ విదేశాలకు చెందిన మెరికల్లాంటి శాస్త్రీయ నృత్య కళాకారులతో మూడు రోజులపాటు రోజూ సాయంత్రం కోలాహలంగా నిర్వహించే ఈ ఉత్సవాల సందర్భంగా శిఖరాయమానమైన నాట్య నిపుణులకిచ్చే గౌరవం వైశాఖీ జీవన సాఫల్య పురస్కారం. ఈ ఏటి ఉత్సవాల తొలిరోజైన 27వ తేదీ శుక్రవారం సాయంత్రం సుప్రసిద్ధ భరతనాట్య, కూచిపూడి నాట్యకారిణి, రచయిత్రి, బహుముఖ ప్రతిభాశాలి పద్మశ్రీ అవార్డి శ్రీమతి ప్రతిభా ప్రహ్లాద్‌ను జీవన సాఫల్య పురస్కారానికి తమ నిపుణుల కమిటీ ఎంపికచేసినట్టు ఎన్నెండీఏ వ్యవస్థాపక వస్థాపక అధ్యక్షులు, వైశాఖీ నృత్యోత్సవాల సంచాలకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతిభ ప్రహ్లాద్ నృత్య ప్రదర్శకురాలు, నృత్య దర్శకురాలు,(కొరియోగ్రాఫర్), విద్యావేత్త, రచయిత్రి, కళల నిర్వాహకురాలు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రతిభా ప్రహ్లాద్ తన నాలుగు దశాబ్దాల నాట్య ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు దాటి వచ్చారు. భరతనాట్యం, కూచిపూడి ఈ రెంటిలోనూ విశేష నైపుణ్యం కలిగి నాట్యకారిణిగా ఆమె ప్రదర్శనా శైలి అనితర సాధ్యమనే చెప్పాలి.తొలినాళ్లల్లో బెంగళూరులో తమ ఇంటికి సమీపంలో నాట్యాభినయం నేర్చుకున్న ప్రతిభను ఆమె తల్లిదండ్రులు చక్కగా ప్రోత్సహించారు. చదువుకు ఆటకం కలుగకుండా తల్లిదండ్రుల ప్రోత్సాహంవల్ల ఆమె చేసిన కఠోర పరిశ్రమ ఎందరికో స్ఫూర్తినిస్తుంది. సోమవారం నుండి శుక్రవారం వరకూ బడికి వెళ్లి శుక్రవారం సాయంత్రం మద్రాసు రైలెక్కి శని, ఆదివారాలు గురుకుల పద్ధతిలో యు.ఎస్. కృష్ణారావు దంపతుల శిష్యరికం, ఆనక కళానిధి నారాయణన్, వీఎస్ ముత్తుస్వామి పిళ్లై లవద్ద నాట్యం నేర్చుకున్నారు. తన భరతనాట్య నైపుణ్యానికి మెరుగులు దిద్దడం కోసం ప్రఖ్యాత కూచిపూడి నాట్య నిపుణులు డాక్టర్ వెంపటి చిన సత్యం వద్ద కూచిపూడి నాట్యం కూడా అభ్యసించారు. ఆమె ప్రతిభకు తార్కాణాలు ఒకటా రెండా ప్రసిద్ధ డాన్స్ రిపర్టరీకి ఆర్టిస్టిక్ డైరెక్టర్, స్టార్ కొరియోగ్రాఫర్. ప్రతిభా ప్రహ్లాద్ బహుముఖ ప్రతిభావంతులైన కళాకారిణి, రచయిత్రి, కళల;సంభాషణకర్త. ప్రఖ్యాత భారతీయ శాస్త్రీయ ప్రతిభ దేశంలోనే అత్యంత ప్రసిద్ధ నృత్యకారులలో ఒకరు. స్వదేశంలో 3000 పై చిలుకు భరతనాట్య ప్రదర్శనలు,దాదాపు 85 దేశాల్లో భారతీయ నృత్య ప్రదర్శనలు చేసిన అరుదైన ఘనత ఆమె సొత్తు. నాలుగో ఏటనే కాలికి గజ్జెకట్టి పాదముద్రలు, నాట్యాభినాయాలు ఒంటబట్టించుకున్న ప్రతిభ తన 20వ ఏటే నాట్యాన్ని తన జీవన వాహికగా నిర్ధారించుకున్నారు. అనునిత్యం నృత్యనైపుణ్యాలకు మెరుగులు దిద్దే వృత్తిని మించి, భారతీయ ప్రదర్శన కళలను సంరక్షించడం ప్రోత్సహించడం ఆమె ప్రవృత్తి. ఫోరమ్ ఫర్ ఆర్ట్ బియాండ్ బోర్డర్స్ పేరుతో ప్రసిద్ధి పొందిన ఫౌండేషన్ వ్యవస్థాపక మేనేజింగ్ ట్రస్టీ ఆమె. కళలకు ప్రతిభా ప్రహ్లాద్ చేసిన కృషి నిరుపమానం. ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫెస్టివల్‌ను స్థాపించిన ఘనత ఆమెకే దక్కుతుంది. భారతదేశ సాంస్కృతిక పాదముద్రను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంకోసం తన జీవన సర్వస్వాన్ని అంకితం చేసిన ప్రతిభ అంతర్జాతీయ సంస్కృతిక ఫోరమ్‌లకు తరచుగా ఆహ్వానితురాలు. ప్రతిభా ప్రహ్లాద్ తన కళారంగానికి చేసిన కృషికి పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ అవార్డును కూడా అందుకుంది. భారతీయ తంతి తపాలా శాఖ ఆమెపై గౌరవ సూచకంగా రూ. 5 ముఖ విలువ కలిగిన పోస్టల్ 'మై స్టాంప్స్ విడుదల చేసింది.

## వినాయక చవితి పండగలో విగ్రహాల ఏర్పట్లకు అనుమతి తప్పనిసరి

మండలంలో 23 పంచాయితీలో

విగ్రహాల ఏర్పట్లకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

-ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్ర




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 31**

మండలంలో 23 పంచాయితీలలో వినాయక చవితి విగ్రహాల ఏర్పాట్లకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఎస్సై కే రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీ నుండి నిర్వహించే వినాయక ఉత్సవాల ఏర్పాటు మండపాలకు తప్పనిసరిగా అధికారిక వెబ్ సైట్ ద్వారా అనుమతి పొందాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన మీదట పోలీస్ శాఖ అనుమతిస్తుందని, తద్వారా పోలీస్ శాఖ వారి నీయమ నిబంధనలతో ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. మండపము వద్ద జరుపు కార్యక్రమములు రోడ్డుపై పోవు వారికి అసౌకర్యము కలిగించకుండా వినాయక ఉత్సావ నిర్వహకులు చూసుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా లౌడ్ స్పీకర్లను వాడుకోవాలన్నారు. మండపము వద్ద వెలిగించి ఉన్న నూనె దీపముల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలు సూచనలు వెల్లడించారు. గణేష్ మండపముల యందు పేకాట ఆడకుండా, మత్తు పదార్థాలు ఎవరు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్త పడాలన్నారు. మండపము వద్ద టపాకాయలు గాని అగ్ని కారణమగు వస్తువులు గాని ఉంచరాదని, అగ్ని నిరోధకముగా ఇసుక బస్తాలను, నీటి బకెట్లను ఉంచాలని, మండపమునకు అమర్చిన విద్యుత్ తీగలను అనవసరముగా ముట్టకుండా చూడాలని తెలిపారు. నిర్వాహకులు ప్రజలతో అధికారులతో కలిసి ఆనందంగా ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు.

## డిప్యూటీ సీఎం పుట్టినరోజు పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాలు

అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు 31**

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1,2 తేదీలలో పలు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయించడంతో పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో అరుకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.అనంతరం డాక్టర్ వంపూరు గంగులయ్య మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలో జనసేన నాయకులు కార్యకర్తలు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే సెప్టెంబర్ రెండవ తారీఖున రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా పాడేరు కేంద్రంలో, అలాగే చింతపల్లిలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని పాడేరులో 100 యూనిట్ల రక్తం, చింతపల్లిలో 150 యూనిట్ల రక్తం సేకరించటానికి జన సైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతంలో రోజురోజుకీ రక్తహీనతతో పలువురు బాధపడుతున్నారని, మృత్యువాత పడుతున్నారని అటువంటి వారికి రక్తం సేకరించి ఇవ్వటం వలన ఒక ప్రాణాన్ని రక్షించిన వాళ్ళు అవుతామని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జన సైనికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆగస్టు రివ్యూ మీటింగ్ పోలీసు -ఉన్నతాధికారులతో కలిసి ఏ.డీ.సీ. పీ.లు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో





**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 31**

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏ.డీ.సీ.పీ.లు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ఆగస్టు రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. ఆగస్టు సమీక్షా సమావేశంలో ముఖ్యముగా న్.డి.పీ.స్ కేసులు నమోదు చేసేటప్పుడు కఠిన శిక్షలు పడేలా, కేసులను పటిష్టముగా నమోదు చేసేందుకు ఆయా న్.డి.పీ.స్. చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు,న్.డి.పీ.స్. యాక్ట్ నందు నేరం పునరావృతం చేస్తే కఠినముగా వ్యవహరిస్తూ పి.డి యాక్ట్ నమోదు చేసేలా, షీట్లు తెరిచే విధముగా, ఇతర చర్యలపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో అవగాహన కల్పించారు. అదేవిధంగా సెప్టెంబర్ 01 వ తేదీ నుండి మోటార్ వెహికల్ యాక్ట్ కఠినముగా అమలు చేయు నేపథ్యంలో ఆయా సంబంధిత ఆర్.టి.ఓ అధికారులతో సమావేశమై మోటార్ వెహికల్ యాక్ట్ నందు కేసులు నమోదు పై అవగాహన కల్పించారు.అదేవిధముగా బడ్స్ యాక్ట్ పైన అవగాహన కల్పించారు, నగరంలో అనధికారిక డిపాజిట్లను సేకరించే వారిపై, అనధికారిక చీటీలు / ఫండ్ లు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, వారి బారిన పడి మోసపోయిన బాధితులకు ఏవిధముగా న్యాయం చేయుటకు వీలు కలుగుతుందో , నిందితుల ఆస్తులు జప్తు చేసి బాధితులకు న్యాయం చేసే చట్టపరమైన పద్ధతులను అనుభవజ్ఞులైన పబ్లిక్ ప్రాసిక్యూటర్ల తో వివరిస్తూ అవగాహన కల్పించారు.నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన న్.డి.పీ.స్. కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి న్.డి.పీ.స్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు.ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీ.పీ పూర్తిగా సమీక్షించారు. సి.పి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి గారు తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతీ స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుం డా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియ జేయాలని తెలిపారు.సీజ్ వెహికల్స్ భద్రపరుచుటకు డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్చలు జరిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఫిర్యాధులు స్వీకరిస్తున్న తీరు, విచారణ చేసి పరిష్కరిస్తున్న విధానాలపై పలు ముఖ్య కార్యాచరణను తెలిపి తక్షణమే ఆచరణలో పెట్టాలని తెలిపారు.నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్ ను పూర్తిగా లా -ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు.సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహ న కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించా లని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపు లు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాల న్నారు,పొక్సో కేసుల పైన ఆరా తీశారు. కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, క్రైమ్ మరియు ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు,కోర్టు తీర్పు వెలువరిం చిన కేసుల వివరాలు తెలుసుకున్నారు.వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా .కే.ఫక్కిరప్ప, ఐ.పీ.ఎస్. డి.సి.పి-02 (ఎల్%ఇ% ఓ) శ్రీ తుహిన్ సిన్హా,ఐ.పీ.ఎస్., డి.సి.పి (క్రైమ్స్) కే.లతా మాధురి , నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు,నగర ఏ.డి.సి.పి లు, సంబంధిత ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్లలో భారీ వాహనాలు నిషేధం

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 31**



రానున్న మూడు నాలుగు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఘాట్ రోడ్ లో భారీ వాహనాల రాకపోకలు నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.అందులో భాగంగా నర్సీపట్నం సీలేరు ఘాట్ రోడ్, వడ్డాది పాడేరు ఘాట్ రోడ్, అరకు అనంతగిరి ఘాట్ రోడ్, రంపచోడవరం మారేడుమిల్లి చింతూరు ఘాట్ రోడ్ లలో భారీ వాహనాలు రాకపోకలు నిషేధించడం అయిందని, భారీ వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.అదేవిధంగా భారీ వాహనాలు ఘాట్ రోడ్లలో రాకపోకలు సాగించకుండాసంబంధిత అధికారులు తమ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## 12 వ వార్డులోపెన్షన్ల పంపిణీ



**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 31**

ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ ఒకటో తేదీన ఇవ్వవలసి ఉండగా ఒకటో తారీఖు ఆదివారం సెలవుదినం కావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఒక్క రోజు ముందుగానే సామజిక పెన్షన్లను సచివాలయం ఉద్యోగులతో కలిసి 12 వ వార్డు టీడీపి నాయకులు, కార్యకర్తలు జోరువానలోనూ ఇంటింటికి వెళ్లి పెన్షన్స్ అందజేశారు.పెన్షన్స్ ఒక రోజు ముందుగా అందజేయడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, గోపాల్, గోపల్లి రామక్రిష్ణ. సచివాలయం సిబ్బంది దామోదర్.తదితరులు పాల్గొన్నారు.


## నిబంధనలకు విరుద్ధంగా వినాయక పందిరి నిర్మాణం



**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 31**

జీవీఎంసీ అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి వినాయక చవితి పందిరి నిర్మాణాలు. 11వ వార్డు లొ రోడ్లను తవ్వి రోడ్లకు అడ్డంగా భారీ వినాయక చవితి పందిర్లు నిర్మిస్తున్న అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు.నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో రోడ్లను త్రవ్వి పందిర్లు ఏర్పాటు చేయడం ప్రధాన రహదారులకు చవితి పందిర్లు వేయడం వాహనదారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా రోడ్లను తాగి పందిరిలో ఏర్పాటు చేసిన వారిపై చర్యలు చేపట్టాలని రహదారులకు అడ్డంగా నిర్మిస్తున్న వాటిపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## అధ్వానంగా 11,12 వ వార్డుల ప్రధాన రహదారులు





**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 31**

తూర్పు నియోజకవర్గం 11, 12, వార్డులలో ప్రధాన రహదారులు శిథిలావస్థకు చేరుకుని ప్రమాద భరితంగా మారాయి. ఎన్నికలలో హడావిడిగా వేసిన రోడ్డుపైనే రోడ్లు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కాసులకు కక్కుర్తి పడి నాణ్యత లేని రోడ్లను నిర్మించారని ప్రజల ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వంప్రభుత్వ ఏర్పడి వంద రోజులు సంబరాలు చేసుకుంటున్న తరుణంలో గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల హామీలతొ నిర్మించిన రోడ్లు ఇప్పుడు శిథిలవస్థకు చేరుకుని ప్రమాద భరితంగా మారాయని. ఆరిలోవ కాలనీ నుండి టీఐసి పాయింట్ అంబేద్కర్ నగర్ బాలాజీ నగర్ పలు ప్రాంతాల నుండి చిన్న గదిలి సాయిబాబా గుడి వైపు వెళ్లే లింక్ రోడ్డు ప్రమాద భరితంగా మారింది. నిత్యం ఈ ప్రాంతాలకు నుండి రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారులకు ఈ రోడ్ల పై ప్రయాణం అంటే నరకప్రాయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు వార్డ్ కార్పొరేటర్లు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన రెవెన్యూ ఉద్యోగిని పరామర్శించిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 31**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న వంచుల గ్రామానికి చెందిన సేవ బాబురావు తీవ్ర అనారోగ్యంతో విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్ర మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు కేజీహెచ్ ఆసుపత్రికి వెళ్లి సేవా బాబూరావును పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. సేవ బాబురావు కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడుతూ మీరు ధైర్యంగా ఉండాలని, త్వరలోనే బాబురావు ఆరోగ్యం కుదుటపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా తనకు ఫోన్ చేయాలని ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లొంజా ప్రకాష్, సేవ బాబురావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారు

### హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత






**పాయకరావుపేట పెన్ పవర్, సెప్టెంబర్ 1**

రాష్ట్ర అభివృద్ధి కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఏ అధికారిని ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ మేరకు స్థానిక బృందావనం కాలనీ వద్ద వచ్చే ఒకటో తారీకు ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. తద్వారా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంత ప్రజలందరని కూడా అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అదే విధంగా చెరువుగట్టు ఎక్కడైనా పాడైనట్లయితే పంట నష్టం జరిగిన వారికి పంట నష్టం వచ్చే విధంగా చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి, చింతకాయల రాంబాబు ఆచంట దొర, విలియం కేరి, గంపల చినరాజు, చైతన్య, ఎం దుర్గాప్రసాద్, కట్ట శ్రీను, పద్దు, అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జి.వి.ఎం.సి లో ప్రతిరోజు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరణ

### జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్







**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు-31**

జివిఎంసి నందు ఇకపై నిత్యం ప్రజా సమస్యలను స్వీకరించేం దుకు జీ.వీ.ఎం.సీ ప్రధాన కార్యాల యంలో గల హెల్ప్ డెస్క్ ను ఆధునీకరించి జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ విశాఖ నగర ప్రజలకు కల్పించు మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమ పథకాలు లో కలుగు ఇబ్బందులు/అంతరా యాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జివిఎంసి నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ ) హెల్ప్ డెస్క్ నందు విశాఖ నగర ప్రజలు ప్రతి సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు వ్రాత పూర్వకముగా అర్జీలు/ఫిర్యాదులు/సలహాలు నమోదు చేసుకొని, తదుపరి జివిఎంసి సమావేశ మందిరంలో అందుబాటులో ఉన్న జి.వి.ఎం.సి ఉన్నతాధికా రులకు సమర్పించడం జరుగుచున్నదన్నారు. జి.వి.ఎం.సి.కి అధిక సంఖ్యలో ప్రజా సమస్యలపై అర్జీలు/ఫిర్యాదులు వస్తున్నందున ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరించుటకు గానూ జీవీఎంసీ హెల్ప్ డెస్క్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నందు 5 కౌంటర్లను నూతనంగా ఏర్పాటు చేయడమైనదన్నారు. అన్ని పని దినాలలో కూడా (ప్రభుత్వ సెలవులలో కాకుండా) ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ప్రజల నుండి అర్జీలు/ ఫిర్యాదులు/సలహాలు వ్రాత పూర్వకముగా ఇకపై ఈ కౌంటర్ల నందు స్వీకరించబడతాయన్నారు.

**కౌంటర్ల వివరాలు:**

కౌంటర్ నెం.1: యు.సి.డి. విభాగం: సామాజిక ఫించన్లు, సంక్షేమ పథకాలు, ఇండ్లు, పట్టాల లబ్ధి, ఎస్.హెచ్.జి. బ్యాంకు లింకేజీ లో కలుగు ఇబ్బందులు తదితర అంశాలు.కౌంటర్ నెం.2: ఇంజినీరింగు విభాగం: వీధులు, రోడ్లు, కాలువ లు, విద్యుత్ దీపాల కల్పన/ మరమ్మతులు, త్రాగునీరు సరఫరా, పార్కులు, స్మశాన వాటికలలో కలుగు ఇబ్బందులు/ అంతరాయా లు తదితర అంశాలు.కౌంటర్ నెం.3: టౌన్ ప్లానింగ్ (పట్టణ ప్రణాళిక విభాగం): భవన నిర్మాణాల అనుమతులు, అక్రమ, అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్లు, ఫుట్ పాత్ ల ఆక్రమణలు, అనధికార హోర్డింగులు, ప్రకటన బోర్డులు తదితర అంశాలు.

కౌంటర్ నెం.4: రెవెన్యూ విభాగం: కొత్తగా ఇంటి పన్నులు, నీటి పన్నుల విధింపులు, ఇంటి పన్ను పేరు మార్పులు/సవరణలు, మార్కెట్లు, పార్కింగ్ ఆశీలులు, షాపులు, వాణిజ్య సముదాయాల లీజులు తదితర అంశాలు.

కౌంటర్ నెం.5: ప్రజారోగ్య విభాగం (పబ్లిక్ హెల్త్) మరియు ఇతర విభాగాలు: వీధులు, కాలువలు, రోడ్లు పరిశుభ్రం చేయకపోయినా, నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ జరగకపోయినా, వీధి కుక్కలు, పందుల సంచరణతో ఇబ్బందులు తదితర అంశాలు.

ఈ హెల్ప్ డెస్క్ నందు ప్రజలు సమర్పించిన అర్జీలు/ఫిర్యాదులు/ సలహాలకు సంబంధించిన పత్రాలు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్-) వెబ్సైట్ నందు నమోదు జరిగి, ఆయా సమస్యల పరిష్కారం కొరకు వెంటనే నేరుగా సంబంధిత విభాగపు అధికారి వారి వద్దకు చేరుతాయని, తదుపరి సంబంధిత విభాగం ద్వారా ఆయా సమస్యల పరిష్కారంపై ప్రజలకు సమాచారం మరలా తిరిగి చేరుతుందన్నారు. జివిఎంసి కమీషనరు వారికి సమర్పించవలసిన అర్జీలు/ ఫిర్యాదులు కూడా ఈ కౌంటర్ల నందు సమర్పించవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కమీషనరు తెలిపారు. ఇతర సమాచారం కొరకు జివిఎంసి టోల్ ఫ్రీ నెం.1800 4250 0009 నందు సంప్రదించవచ్చునని కమీషనరు తెలిపారు.

## వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### టెలీకాన్ఫరెన్స్‌లో ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 31**



గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని, తక్షణ చర్యలు చేపట్టే విధంగా అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తహశీల్దా ర్లు, ఎంపీడీవోలు, విద్యుత్, జీ.వీ.ఎం.సీ, ఆర్ %ఇ% బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యల్లో ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరాన్ని గుర్తించి తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. డ్రెయిన్లు సరిగ్గా ఉన్నాయా లేదా మురుగు నీటి కాలువల పరిస్థితిని సమీక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోకుండా వర్షపు నీరు నిలిచిపోకుండా చూసుకోవాలన్నారు. ఇరుకైన ప్రాంతాల్లో, పాత భవనాల్లో నివసించే వారిని అప్రమత్తం చేయాలన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్,ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్%ఇ%బి, విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది కంట్రోల్ రూమ్ లో మూడు షిఫ్ట్ లలో సేవలందిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు సమాచారం అందిస్తారని, ఏమైనా సమస్య ఉంటే సహాయక చర్యలకు సంబంధిత అధికారు లను అప్రమత్తం చేస్తారని వివరించారు. ప్రజల సౌకర్యార్థం ఫోన్ నెం.0891 - 2590100, 0891 - 2590102లను అందుబాటులో ఉంచుతున్నా మని తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

## జేసీ సుబ్బారావు సేవలు ప్రశంసనీయం

అత్యంత ఘనంగా జేసీ సుబ్బారావు పదవీ విరమణ మహోత్సవ వేడుకలు







**చీరాల/బాపట్ల, ఆగస్టు 31,పెన్ పవర్**

బాపట్ల జిల్లా జా యింట్ కలెక్టర్ గా, సుబ్బారావు చేసిన సేవలు ప్రశంసనీయమ ని, పలువురు ప్రజా ప్రతినిధు లు, అధికారులు అన్నారు.బా పట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో, బాపట్ల జిల్లా జాయిం ట్ కలెక్టర్ సుబ్బారావు పదవీ విరమణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు కొండయ్య, నరేంద్ర వర్మలు, జిల్లా కలెక్టర్ జె.వి.మురళి, తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు జా యింట్ కలెక్టర్ సుబ్బారావు దంపతులను ఘనంగా సన్మా నించి, ఆయన సేవలను కొని యాడి, ఆయనను అభినందిం చారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ రాజు తదితర ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## వర్షపు హోరు... పెన్షన్స్ పంపి ణీలో తగ్గని ఎమ్మెల్యే కొండ య్య జోరు...






**చీరాల, ఆగస్టు31,పెన్ పవర్**

హోరున వర్షం పడుతున్నా, ఏ మాత్రం తగ్గకుండా, పెన్షన్స్ పం పిణీలో యువకునిలా,ఎమ్మెల్యే కొండయ్య జోరుగా..., హుషా రుగా..., చీరాల నియోజకవర్గం లో పెన్షన్ల పంపిణీ చేశారు. సెప్టెంబర్ నెల పెన్షన్లన్నీ కూడా, సెప్టెంబర్ 1 ఆదివారం కావడం తో, ముందుగానే ఆగస్టు 31వ తేదీననే, లబ్ధిదారులకు ఇబ్బం ది లేకుండా, పెన్షన్లు ఇవ్వమని ముఖ్యమంత్రి నారా చంద్ర బా బు నాయుడు ఆదేశానుసారం, చీరాల నియోజకవర్గంలో ఎ మ్మెల్యే మద్దులూరి మాల కొం డయ్య, భారీ వర్షంలోనూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్స్ అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉద యం ఆరు గంటల నుండే భారీ వర్షంలో కూడా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### సమస్యలుంటే ఫోన్ చేయండి

### మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

### సమస్యలుంటే ఫోన్ చేయండి

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం, పాఠశాలలోని విద్యార్థులను కలిసి పాఠశాలలో సదుపాయాలు, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఎలక్ట్రికల్ సప్లై లైన్ ఉండటం వలన విద్యార్థులకు ఇబ్బంది కరంగా మారిందని పాఠశాల సిబ్బంది తెలియచేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడ ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సప్లై లైన్ ను పాఠశాల ప్రాంగణం బయటకు మార్చాలని సంబంధిత ఎలక్ట్రికల్ ఏఈ ని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డీస్తున్న మధ్యాహ భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల అభివృద్ధికి ఎటువంటి సహకారం అవసరమైన తన దృష్టికి తీసుకొని రావాలని, తాను ఈ క్షణమైన పాఠశాలలను సందర్శిస్తానని ప్రతీ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తనకు ఫోన్ ద్వారా తెలియచేయవచ్చునన్నారు.





ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, మండల ఎం.ఈ.ఓ లు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు, డి.ఎఫ్.ఓ వై.వీ. నరసింహా రావు, పాఠశాల హెడ్మాస్టర్ మంజూరేఖ, స్కూల్ కమిటీ చైర్మన్ కమ్మగొని వెంకట సుబ్బయ్య, మరియు స్థానిక నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

### ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు అందచేత

### జోరు వానలోనూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 31**

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమైందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ప్రతీ నెల 1 న పంపిణీ చేస్తున్న పెన్షన్లు ఆదివారం సెలవు దినం కావటంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించటంతో, శనివారం ఉదయం జోరు వానలోనూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ డి. వెంకటదాసు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫించన్ లబ్ధిదారులకు పించను అందించిన రెడ్డివారి గురవా రెడ్డి



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.ఆగస్టు 31**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఏర్పేడు మండలం ఏర్పేడు బండారుపల్లి మనసముద్రం మేర్లపాక మరియు ఆమందూరు పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి నాయకులు అధికారులతో కలిసి అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి పెన్షన్ల పంపిణీ సందర్భంగా రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప సుమారు 65 లక్షల మందికి 2700 కోట్ల రూపాయలు పెన్షన్ల కొరకు ఖర్చు చేస్తూ సచివాలయ సిబ్బంది ద్వారా నాయకుల పర్యవేక్షణలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయడం సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న నిదర్శనమే చంద్రబాబు నాయుడు పరిపాలన అన్నారు. అదేవిధంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న సుమారు మూడు మాసాలలో పదివేల కోట్ల రూపాయలు పెన్షన్లు ఖర్చు చేసిన ఘనత చంద్రబాబునాయుడు ప్రభుత్వానిది అని అన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా లబ్ధిదారుని ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయడం దేశ చరిత్రలో గర్వించే అంశమని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో రెండు లక్షల 67 వేల మందికి పెన్షన్ అందజేస్తున్నామన్నారు సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం చంద్రబాబునాయుడు అన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రెడ్డి వారి గురువారెడ్డిని నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మేర్లపాక సచివాలయంలో అధికారులతో సమావేశమై గ్రామ అభివృద్ధి తదితర అంశాలు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి తోపాటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి,పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ,పార్లమెంట్ బిసి ఉపాధ్యక్షుడు రాచేటి సుబ్రహ్మణ్యం,యూనిట్ ఇంచార్జ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య, యువత అధ్యక్షులు స్థానిక సర్పంచ్ బాల గురునాథ్ యాదవ్, మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి,పార్టీ నాయకులు మునీంద్ర యాదవ్, సదాశంకర్ గోపాల్ రెడ్డి, శివారెడ్డి,నిరంజన్,బాలాజీ,మురళి కుమార్, మోహన్ రెడ్డి,తులసి నారాయణ శెట్టి నవీన్ లోకేష్ మరియు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 27వ రోజుకు చేరిన శ్రావణమాస పూజలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 31:**

శ్రావణమాస పర్వదినా ల సందర్భంగా 27వ రోజైన శనివారం పారాయణ కార్యక్రమం బూర్లె విజయకుమార్- ధర్మపత్ని రోజారాణి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుడు తన ధర్మాన్ని మరిచిపోకూడదని అరుణ కుమారి అన్నారు. ఏ వ్యక్తి అయినా తన స్వార్థం కొరకు పదిమందిని ఇబ్బంది కలిగించటం ధర్మం కాదని, తాను ఇబ్బందిపడిన పదిమంది కోసం తపన కలిగిన వాడు, భగవంతుని అనుగ్రహాన్ని పొందగలుగుతాడని పేర్కొన్నారు. లోకములో తన సంస్కృతిని సాంప్రదాయాన్ని ధర్మాన్ని అనుసరించేవాడు తన జన్మను సార్థకత చేసుకోగలుగుతాడన్నారు. ధర్మో రక్షతి రక్షితః ఈ పూజా కార్యక్రమంలో బూర్లె సుగుణవతి, కన్యక,స్వరూపారాణి, గృహలక్ష్మి,హేమలత, బూరెల ధనలక్ష్మి, ఆత్మూరి సునీత, మద్దుల నలిని,శ్రీవాణి, సూర్య ప్రభ,శశికళ మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రభుత్వ హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని మనవి.
- జనసేన జిల్లా కార్యదర్శి అనురాధ.




**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 31:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వేమూరు నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంత లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ కోరారు.శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ మాగాణి భూముల్లో వరి పైర్లు వెదజల్లి ఎక్కువ రోజులు కాకపోవటంతో భూముల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న నేపథ్యంలో నీరు బయటకు తీసే ప్రక్రియను రైతులు చేపట్టాలన్నారు. సామూహికంగా రైతులు సమిష్టిగా మురుగు కాలువలకు నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.కృష్ణా నది లంక గ్రామాలలోని పల్లప్రాంత ప్రజలు ప్రభుత్వ అధికారులకు సహకరించి వారి సూచనలను పాటించాలన్నారు. వేమూరు అసెంబ్లీ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సూచనలమేర అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంత ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు.గత ఐదు సంవత్సరాల కాలంలో మన మెరుగని రీతిలో కూటమి ప్రభుత్వం వృద్ధాప్య వితంతు వికలాంగ పింఛన్లు 31వ తేదీన ఇవ్వటం అవ్వ-తాతల మో ములో చిరునవ్వులు వెల్లివిరిశాయన్నారు. మునుముందు రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ని కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తుందని అనూరాధ ఆశాభావం వ్యక్తం జేశారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇళ్ల వద్దే ఫించన్ పంపిణీ

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 31**

కొనకనమిట్ల మండలంలోనీ అన్ని గ్రామాలలో శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ఫించన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రతి గ్రామంలో ఫించన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి తెలియచేశారు.మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సచివాలయం సిబ్బంది ఫించన్లు పంపిణీ చెయ్యడం పట్ల మండలంలోని



ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ...ప్రభుత్వానికి,సచివాలయం సిబ్బందికి ధన్యవాదాలు తెలియచేశారు.మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో 92% ఫించన్లు పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.మండలం మొత్తం మీద 6476 ఫించన్ లబ్ధిదారులు ఉన్నట్లు శనివారం 5925 మంది లబ్ధిదారులకు ఫించన్ పంపిణి చేసినట్లు తెలిపారు.వివిధ కారణాలతో అందుబాటులో లేని మిగతా 551 మంది లబ్ధిదారులకు సెప్టెంబర్ 2 వ తేదీన అనగా సోమవారం పంపిణీ చేయనున్నట్లు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,ఫించన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం హయాంలోనే పేదల అభివృద్ధి

## సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగష్టు 31**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తు, పేదల అభివృద్ధికి పాటు పడేది తెలుగుదేశం ప్రభుత్వమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోల బాలవీరాంజనేయస్వామి అన్నారు.శనివారం పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో సర్పంచ్ మెట్టులక్ష్మిదేవి,టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలొ ఎన్టీఆర్ భరోసా పధకం పెన్షన్లను లబ్దిదారులకు మంత్రి డోలా భాలవీరంజనేయస్వామి అందజేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మరవక మూడువేల పెన్షన్ ను నాలుగువేల రుపాయలకు పెంచి అందజేస్తున్న చంద్రన్న ప్రభుత్వం పేదల పక్షమని అన్నారు.రాష్ట్ర చరిత్రలో పెద్దఎత్తున ఒకటవ తారిఖుకు ముందే పెన్షన్లు అందజేయడం చారిత్రాత్మకమని అన్నారు.గత ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో వంతుల వారిగా పెన్షన్ల మోసం చేసిందని,తెలుగుదేశం ప్రభుత్వం 15 రోజులలోనే నాలుగువేల రుపాయలు పెంచిందని అన్నారు.విభిన్న ప్రతిభావంతులకు మూడువేలనుండి ఆరువేలు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అయిదువేలనుండి పదివేలుధీనస్దితిలో ఉన్నవారికి అయిదునుండి పదఅయిదువేలు,పెన్షన్ పెంచి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడం జరిగిందని,నిరుధ్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులకల్పనకు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలో మొత్తం 2 లక్షల 91వేల534 లబ్దిదారులకుఈ రోజు 199 కోట్ల రుపాయల పెన్షన్లను అందిస్తున్నామని తెలిపారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలో 36,581మందికి,25 కోట్ల రుపాయలఎన్టీఆర్ భరోసాపధకం క్రింద పించన్లను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోయర్రగోండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఎంపిటిసి దండవెంకటరవణమ్మ,మాజి అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి,జిల్లా తెలుగుదేశం పార్టి అధ్యక్షులు గుమ్మ గంగరాజు,మాజి జడ్ పిటిసి జడ్డారవి,యర్రగొండపాలెం మండల పార్టి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు,సర్పంచ్ మంత్రునాయక్ ,పుల్లలచెరువు మండల పార్టి నాయకులు బోగోలు సుబ్బారెడ్డి, జిల్లా బిసి నాయకులు తోటా మహేష్ నాయుడు,తదితరులు పాల్గోన్నారు.

## సబ్ జైల్ ను తనికీ చేసిన అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.మేరీ సారా ధానమ్మ





**గిద్దలూరు పెన్ పవర్ ఆగష్టు 31**

గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్ ను అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.మేరీ సారా ధానమ్మ శనివారంనాడు సందర్శించారు. విచారణ ఖైదీలను వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బెయిల్ అప్లికేషన్ వేసుకునే హక్కు ఉందని తెలియజేశారు. సబ్ జైల్లో వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తులు గాని, లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది గాని సబ్ జైలును సందర్శించినప్పుడు వారికి తమ సమస్యలను తెలుపుకోవచ్చన్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టవలసినదిగా జైల్ అధికారులను ఆదేశించారు. ఆర్థిక స్తోమత లేని వారికి వారి కేసులను వాదించడానికి ఉచిత న్యాయవాదిని పొందవచ్చు అని తెలియజేశారు. క్షణికావేశంలో తప్పిదాలు చేయవద్దని, ఏమైనా సమస్యలు ఉంటే ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ హెడ్ వార్డెర్ పి. రవీంద్రనాథ్ ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు,జైలు సిబ్బంది మరియు విచారణలో ఉన్న ఐదు మంది ఖైదీలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**వేటపాలెం, పెన్ పవర్ , ఆగష్టు 31**

ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం వేటపాలెం మండలంలోని పలు కాలనీలు,లోతట్టు ప్రాంతాలను ఎస్సై వెంకటేశ్వర్లు సందర్శించి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.వారికి తగు జాగ్రత్తలు చెప్పడంతో పాటు ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఒకవేళ ఎవరైనా నిరాశ్రయులైతే పునరావాస కేంద్రాలను కూడా సిద్ధంగా ఉంచామని,పోలీసులు సదా అందుబాటులో ఉంటారని ఎస్సై చెప్పారు.

# జోరువానలోనూ పింఛనుదారులకు భరోసా

## తొలిరోజు మండలంలో 94.5 శాతం పంపిణీ -నిరంతరం పర్యవేక్షణ చేసిన ఎంపీడీఓ





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 31:**

జోరువానను సైతం లెక్కచేయకుండా, తెల్లవారుజామునే గడప గడపకు వెళ్ళి పింఛనుదారులకు పెన్షన్లు అందజేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు విరభూయించిన సిబ్బంది పనితీరును పలువురు అభినందిస్తున్నారు. మండలంలోని పదహారు సచివాలయాల పరిధిలో ఉన్న 24 పంచాయితీల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం ముమ్మరంగా జరిగినది. ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లు ఇవ్వాలని నూతన రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. దీనికి తగ్గట్టుగానే పింఛన్లు అందజేస్తుంది. అయితే సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో పింఛన్లను ఒక రోజు ముందుగానే అంటే 31వ తేదీనే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించినట్టుగానే ఈ ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ శరవేగంగా కొనసాగింది. ఒకవైపు జోరువాన కురుస్తున్నా సిబ్బంది గొడుగులు, రెయిన్ కోట్ లు ఉపయోగించి సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు ఇంటింటికి తిరిగి వివిధ రకాల పింఛన్లను పంపిణీ చేశారు. తొలిరోజు వరకు మండలం పరిధిలో మొత్తం 94.5 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. ఈ పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా పాల్గొన్నారు. ప్రస్తుతం వాయుగుండం ప్రభావంతో జోరు వర్షాలు పడుతున్నందున పింఛన్ల పంపిణీకి కొంత ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకటి, రెండు రోజుల్లో పంపిణీ పూర్తిచేసే వెసులుబాటు కల్పించినప్పటికీ, లబ్ధిదారులను ముఖ్యంగా ముసలివారిని దృష్టిలో ఉంచుకొని మండలంలో సిబ్బంది తొలిరోజే దాదాపు 95 శాతం వరకు పంపిణీ చేశారు. మిగిలిన పింఛనుదారులు కొందరు ఊర్లకు వెళ్లి ఆయా గ్రామాలలో లేకపోవడం, కొందరు ఆరోగ్య సమస్యల నిమిత్తం వేరే ప్రాంతాలలో హాస్పిటల్స్ కు వెళ్లి ఉండటం తదితర కారణాల వలన, అటువంటి వారికి తొలిరోజు పంపిణీ చేయలేక పోవడం జరిగినదని ఎంపీడీఓ రాజశేఖర్ తెలియజేశారు.

# కావలి ఆర్టీసీ డిపోలో కార్మిక పరిషత్ ఆవిర్భావం

## నూతన కమిటీని ప్రకటించిన రాష్ట్ర నాయకత్వం





**కావలి పెన్ పవర్ ఆగష్టు 31:**

ఆర్టీసీ బలోపేతానికి టీడీపీ, చంద్రబాబు అభిమానులైన కార్మికులు తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ( టి యన్ టి యూ సి ) అనుబంధ కార్మిక పరిషత్ లో సభ్యులుగా చేరాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వై శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి వై శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఒక్క క్రొత్త బస్సు కూడా కొనుగోలుచేయలేదని, కార్మికులకు ఇవ్వవలసిన భత్యాలను ఇవ్వలేదని, పరోక్షంగా ఆర్టీసీ నిర్వీర్యం చేసారని పేర్కొన్నారు. ఆర్టీసీ మనుగడను, కార్మికహక్కులను కాపాడుకోడానికి కార్మికపరిషత్ ను బలపరచాలని అన్నారు. ఈ సందర్భంగా కావలి డిపో కమిటీని ప్రకటించి, డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులుకు పరిచయం చేసారు. డిపో కమిటీ సలహాదారులుగా సీనియర్ కార్మిక నాయకుడు గురజాల నాగేశ్వరావు, అధ్యక్షులుగా కె .వి రమణయ్య, డిపో కార్యదర్శిగా కె. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా యం. సూరిబాబు, సహాయకార్యదర్శిగా సింహాద్రి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బ్రహ్మారెడ్డి, మరో పదిమందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శేషగిరిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వై రాము, ప్రచారకార్యదర్శి వై రమేష్, కోశాధికారి సురేంద్ర, నెల్లూరు రీజియన్ ప్రచారం కార్యదర్శి కామేశ్వరరావు, డిపో కార్మిక నాయకులు పరిటాల శేషయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# టిడిపి నాయకులు ఉప్పుగుండ్ల సురేష్

**పెన్ పవర్ పామూరు, ఆగస్ట్ 31**

మండలంలోని వర్గం పల్లి గ్రామం నందు శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు ఉప్పుగుండ్ల సురేష్ . ఈ సందర్భంగా ఉప్పుగుండ్ల సురేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పెన్షన్ పంపిణీ చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగల్లు సురేష్ నాయుడు .బైరెడ్డి సుధాకర్ రెడ్డి. బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి. కందుల రమణయ్య. చాలా సుబ్బారావు. నాయబ్ రసూల్. రవి సూరయ్య ,తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బుల్లెట్ భాషా మృతి

నల్లగుంట్లలో నెలకొన్న విషాదం.

గురువారం రాత్రి కొమరోలు డ్రీమ్ రెస్టారెంట్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బుల్లెట్ భాషా కు తీవ్ర గాయాలు.

నంద్యాల శాంతిరాం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి






**కొమరోలు పెన్ పవర్ ఆగష్టు 31**

కొమరోలు గ్రామం వెలుపల గల డ్రీమ్ రెస్టారెంట్ సమీపం లోని బాలిరెడ్డి పల్లె క్రాస్ రోడ్డు వద్ద గల ప్రధాన రహదారి మలుపులో గురువారం రాత్రి బుల్లెట్ వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన నల్లగుంట్ల గ్రామానికి చెందిన బుల్లెట్ భాషా శనివారం మృతి చెందారు. కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన బుల్లెట్ భాషా తన బుల్లెట్ వాహనంపై గురువారం రాత్రి కొమరోలు కు వచ్చి తిరిగి వెళుతుండగా డ్రీమ్ రెస్టారెంట్ సమీపంలో బాలిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డు వద్ద గల ప్రధాన రహదారి మలుపులో బుల్లెట్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది .ఆ సంఘటనలో బుల్లెట్ భాషకు తలకు శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ మేరకు అతనిని గిద్దలూరు తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాలలోని శాంతిరాం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న బుల్లెట్ భాషా శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లుగా ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. బుల్లెట్ భాషా కు భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. భాష అదే గ్రామానికి చెందిన యువతీతో వివాహం చేసుకోవడంతో భాష మృతితో రెండు కుటుంబాలలోను, నల్లగుంట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బంగాళాఖాతంలో అల్పపీడనం- లోతట్టు ప్రాంతాలు జలమయం





**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 31:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరుకుంది. అలాగే మండల వ్యాప్తంగా సాగుచేసిన వరి పొలాలు ఆదిలోనే ముంపుకు గురయ్యాయి.దీంతో రైతాంగం ఆందోళనచెందుతున్నారు. కృష్ణ నదిపరివాహ లంక గ్రామాలు కూడా కృష్ణ బ్యారేజ్ నుండి అధికారులు దిగువకు విడుదల చేసిన వరద నీటి ప్రవాహం ఏ సమయంలో ముంపుకు గురి చేస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా పల్లపు ప్రాంతాలలోని గృహాలలో వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తుఫాన్ తీరం దాటేకొద్ది ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలియజేస్తున్న నేపథ్యంలో ఎటువంటి వైపరీత్యాన్ని చవిచూడాల్సి వస్తుందో నని ప్రజలు,రైతులు, ఆందోళన చెందుచున్నారు.

# ఘనంగా కామ్రేడ్ మక్కెన కోటయ్య 19వ వర్ధంతి సభ

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 31:**

కందుకూరు ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ వ్యవస్థాపకులుగా పేరెన్నికగన్న కామ్రేడ్ మక్కెన కోటయ్య 19వ వర్ధంతి సందర్భంగా ఆయన సంస్మరణ సభను యుటిఎఫ్, గుడ్లూరు మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కామ్రేడ్ కోటయ్యకు ఘన నివాళులు అర్పించారు. పలువురు వక్తలు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు సంఘ వ్యవస్థాపకులు ఏర్పరచిన సంఘ లక్ష్యాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈ సంధర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





